నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
శుక్రవారం | జూన్ 28, 2024 | www.navatelangana.com

విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి

- ఏడీఏ నాగమణి



నవతెలంగాణ-మిర్యాలగూడ

వానాకాలం సీజన్ పంట కోసం విత్తనాలు కొనుగోలు చేసే రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మిర్యాలగూడ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పొరెడ్డి నాగమణి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. విడిగా ఉన్న, మాములు సంచులలో ఉన్న విత్తనాలు కొనుగోలు చేయవద్దని కోరారు. లైసెన్స్ ఉన్న విత్తన డీలర్ వద్దనే కొనాలని కోరారు. కొనుగోలు సమయంలో రసీదు పొందాలని, పంట చేతికి వచ్చే వరకు రసీదు భద్రంగా ఉంచాలని కోరారు. నాణ్యమైన విత్తనాలను కొనేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ- శాలిగౌరారం



శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ ద్వారా కవనెంట్ చర్చి వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.వైద్య శిభిరం ను ఎంపీటీసీ మాదగోని కవిత -రామలింగయ్య ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 400 మందికి ఉచితంగా డాక్టర్ రక్త పరీక్షలు, బిపి , ఈసీజీ, షుగర్, కంటి పరీక్షలు చేసి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీమ్ లీడర్ జంగా జయరాజు, క్యాంపు కోఆర్డినేటర్, పాస్టర్ జిల్లా శ్యాంసన్, డాక్టర్లు వాసవి, భారత్, స్వరూప్, మనోజ్ఞ , ఆశ్రయం పారామెడికల్ స్టాఫ్ జానకి రామ్, సంపత్ స్వామి, సమూయేలు, జానకిరామ్, శీరిష్ , రవి, సుబ్రహ్మణ్యం, రాగి దావీద్ పాల్గొన్నారు.

కలెక్టర్ ఉత్తర్వులపై వైద్యుల ఆగ్రహం



- ఆసుపత్రిలో ఇతరుల తనిఖీ ఏంటి ? అభ్యంతరం తెలిపిన వైద్యులు
- విధులను బహిష్కరించి ఆందోళన
- అదనపు కలెక్టర్ నచ్చజెప్పినా ససేమిరా అన్న వైద్యులు
- వైద్యుల తీరుపై మండిపడుతున్న ప్రజలు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తీసుకున్న నిర్ణయంపై నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు భగ్గుమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించే ఉద్దేశంతో కలెక్టర్ నారాయణరెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసే ఉద్దేశంతో జిల్లా స్థాయి అధికారులను నియమించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం నల్లగొండ ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేసేందుకు వచ్చిన జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డిని వైద్యులు అడ్డుకున్నారు. తమ సేవల పట్ల అనుమానం వ్యక్తం చేయడం బాధాకరమని, తమ స్థాయి అధికారులతో తమపై విచారణ చేయించడం ఏంటని వైద్యులు జెడ్పీ సీఈఓ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి విషయాన్ని అదనపు కలెక్టర్ పూర్ణచంద్రకు చేరవేయడంతో హుటాహుటినా ఆయన ఆసుపత్రికి వచ్చి వైద్యులతో చర్చించారు. అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర వైద్యులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వారు తమ ఆందోళనను విరమించలేదు. వైద్యులపై నమ్మకం లేక కలెక్టర్ ఇతర శాఖల అధికారులతో తనిఖీ చేయించడం లేదని, కేవలం ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై అధ్యయనం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చే ఉద్దేశంతోనే కలెక్టర్ ఈ నిర్ణయం తీసుకున్నారని అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర వైద్యులకు చెప్పారు. కానీ వైద్యులు ఆయన మాటల పట్ల నిరసన వ్యక్తం చేశారు. తాము ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు హెచ్ఓడీలకు, ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు చెబుతున్నామని వారిద్వారా సమస్యలను పరిష్కరించవచ్చు కదా అని వైద్యులు అదనపు కలెక్టర్ పూర్ణచంద్రను ప్రశ్నించారు. అదనపు కలెక్టర్ వారికి ఎంత నచ్చజెప్పినా వినకపోవడంతో అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర చేసేదేమీ లేక అసహనంతో తిరిగి వెళ్లిపోయారు.

అదనపు కలెక్టర్ వివరణ

ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో శానిటేషన్ టాయిలెట్స్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పన సేవలపై మాత్రమే జిల్లా అధికారుల పర్యవేక్షణ చేసి సమాచారం ఇచ్చేందుకు ఇలా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకానీ వైద్యులు, ప్రొఫెసర్ల, పనితీరు తీరుపై ఎలాంటి నియంత్రణ అధికారాలు జారీ చేయలేదని స్పష్టం చేశారు. ఓపీ, స్పెషలైజేషన్ వార్డులకు సంబంధించి వైద్యుల హాజరు రిజిస్టర్ పరిశీలన మాత్రమే చేయాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.

ఆదేశాలు వెనక్కి తీసుకోవాల్సిందే...

ప్రభుత్వ ఆసుపత్రి పై పర్యవేక్షణ కోసం జారీ చేసిన జీఓను వెనక్కి తీసుకోవాల్సిందే. అప్పటివరకు నిరసన కొనసాగిస్తామని వైద్యులు పేర్కొంటున్నారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ నిత్యనంద్ విషయంపై మాట్లాడుతూ గురువారం సాయంత్రం కలెక్టర్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి వైద్యుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. కాగా వర్షం రావడంతో ఆ సమావేశం శుక్రవారం కి వాయిదా పడింది. అప్పటివరకు వైద్యులు నిరసన కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసనలో ఎమర్జెన్సీ ఎమర్జెన్సీని మినహాయించారని, వారికి వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు.

వైద్యుల తీరు పై సర్వత్ర విమర్శలు...

జిల్లా కలెక్టర్ ఆదేశాలపై వైద్యులు ఎందుకు ఇంత రియాక్ట్ అవుతున్నారో అర్థం కాని ప్రశ్న. దీనిపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. వైద్యులను అనవసరంగా ఇబ్బంది పెడితే వారు ఆందోళన చేపట్టడంలో అర్థం ఉంది. కానీ జిల్లా కలెక్టర్ జిల్లా పరిపాలన అధికారిగా వారిపై పర్యవేక్షణ చేస్తే వైద్యులకు వచ్చిన అభ్యంతరం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. వీరు ఎందుకు ఇంత సీరియస్ గా రియాక్ట్ అవుతున్నారనీ ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పేదలకు సరైన వైద్యం అందటం లేదనేది బహిరంగ రహస్యం. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు విధులకు సక్రమంగా హాజరు కాకుండా ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం చేస్తూ చేస్తున్నారు. ఇలాంటి లోటుపాట్లను పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ మంచి ఆశయంతో తీసుకున్న నిర్ణయాన్ని వైద్యులు వ్యతిరేకించడం పట్ల జిల్లా ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

అందుకే దిక్కరణ...

ప్రభుత్వ ఆసుపత్రిలో చాలా ఏళ్లుగా వైద్యులు పాతుకుపోవడంతో ఎవరి ఆదేశాలను లెక్కచేయడం లేదు. కలెక్టర్ ఆశించిన మేరకు పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలంటే ఎన్నో ఏళ్లుగా జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నాటుకుపోయిన వైద్య సిబ్బందిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడం ఒకటే మార్గమని పలువురు పేర్కొంటున్నారు. బదిలీ చేయటం వల్ల తమకు నాణ్యమైన వైద్యం అందుతుందని ప్రజలు కూడా భావిస్తున్నారు. కలెక్టర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు. కలెక్టర్ ఆ నిర్ణయం మేరకు నిర్ణయం తీసుకుంటారా? లేక వైద్యుల ఒత్తిడి లకు తలొగ్గి నిర్ణయాన్ని ఉపసహరించుకుంటారా అనేది వేచి చూడాలి.



జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

- ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి : చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లాలో వివిధ గ్రామపంచాయతీలో 5 నుండి 12 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే ఇప్పించకపోతే నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని సిఐటియు జిల్లా అధ్యక్షులు, తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సమస్యల పరిష్కారం కోసం భారీ కలెక్టరేట్ ధర్నా చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్, డిపిఓ లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జిల్లాలో 844 గ్రామపంచాయతీలలో సుమారు 3400 మంది కార్మికులు పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్ల నిర్వహణ, పన్నుల వసులు తదితర పనులలో ఎండనక, వాననక కష్టపడి పని చేస్తున్న వారికి ఇవ్వాల్సిన కొద్దిపాటి వేతనాలు కూడా 17నెలల వరకు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. వేతనాలు ఇవ్వాలని అధికారులను అడిగితే డబ్బులు లేవని సమాధానం చెబుతున్నారని కడుపులు మార్చుకొని పని ఎలా చేస్తారని ప్రశ్నించారు. అధికారులు కార్మికులను తొలగించాలని కుట్రలు చేస్తున్నారని, అది ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా కష్టాలు పోతాయని ఆశపడ్డ కార్మికులకు వారి సమస్యలు పరిష్కారం కాకపోగా మరింతగా పెరిగాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి గ్రామపంచాయతీ కార్మికుల పైన ఏమాత్రం ప్రేమ ఉన్న వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని , మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, అర్హత కలిగిన కార్మికులను పర్మినెంట్ చేయాలని, ప్రమాద బీమా 10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలే సాంబయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి,జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, వరికుప్పల ముత్యాలు, యూనియన్ జిల్లా నాయకులు ఎండి. జహీర్, జి.ఆశీర్వాదం, పి. సర్వయ్య, ఏ. కోటయ్య, ఇరిగి ఎల్లేష్, ఊరే ప్రభాకర్, ఏర్పుల సైదులు, ఏ. యాదమ్మ, ఎర్ర అరుణ, నాంపల్లి నరేష్, పెద్దమ్మ, లింగయ్య, యాదగిరి, బాలమ్మ, జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

నవతెలంగాణ- చండూరు

కేంద్ర బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలం పాటను ఆపి సింగరేణికి నేరుగా కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆయన విలేకర్లతో మాట్లాడారు. మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును కేంద్ర బీజేపీ ప్రభుత్వం వేలంపాటను వేస్తున్నదని సింగరేణి కంపెనీ కూడా ప్రయివేటు సంస్థలతో వేలంపాటలో పోటీపడాలని స్థితికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. వాస్తవానికి శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలి కానీ వేలంపాట ద్వారా ప్రయివేటు సంస్థలకు అవకాశం కల్పించి బొగ్గు గనులను సరైంది కాదన్నారు. రాష్ట్రం నుంచి బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్ కేంద్రంగా వేలంపాటను ప్రారంభించడం సిగ్గుచేటన్నారు. బొగ్గు గనులన్నీ ప్రయివేటు సంస్థలకు ఇచ్చిన తర్వాత సింగరేణి మిగిలేదేముంటుందని క్రమంగా సింగరేణి సంస్థను బలహీనపరిచి నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. నగదీకరణ పేరుతో దేశంలో ఆరు లక్షల కోట్ల విలువైన అస్తూలను కేంద్ర ప్రభుత్వం ప్రయివేటు సంస్థలకు కట్టబెట్టిందని అందులో భాగంగానే కోట్ల విలువైన గనులను ప్రయివేటు సంస్థలకు ఇవ్వాలని నిర్ణయాన్ని తీసుకుందని విమర్శించారు. పదేండ్లకాలంలో కేంద్ర ప్రభుత్వం దాదాపుగా 200 బొగ్గు బావులను ప్రవేశ సంస్థలకు కట్టబెట్టిందన్నారు. ప్రభుత్వ రంగంలో గనులు లేకపోతే యువతకు ఉపాధి అవకాశాలు కనుమరుగవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం నుంచి 8మంది బీజేపీ ఎంపీలు ఉండి కూడా బొగ్గు గనుల వేలాన్ని అడ్డుకోలేకపోయారని విమర్శించారు. ప్రస్తుతం సింగరేణి 40 వేల మంది పర్మినెంట్ కార్మికులకు మరో 26,000 మంది కాంట్రాక్టు కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నదన్నారు. రికార్డు స్థాయిలో అతి తక్కువ ధరకే నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తున్న ఘనత సింగరేణి సంస్థకే చెందుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక రూపాలలో ఆదాయాన్ని తీసుకొస్తున్న సింగరేణిని ప్రయివేటీకరణ అప్పజెప్పి ప్రభుత్వ ఉపాధి అవకాశాలను కొల్లగొడుతున్న కేంద్ర ప్రభుత్వ ధమన నీతిని రాష్ట్ర ప్రజానీకం ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం గౌడ్, చిట్టిమల్ల లింగయ్య, జేరిపోతుల ధనంజయ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అసమానతలు తొలగాలంటే భూమి పంపిణీ జరగాల్సిందే

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున



నవతెలంగాణ-నల్లగొండ

సమాజంలో అట్టడుగు పేదల అభివృద్ధి జరిగి అసమానతలు తొలగిపోవాలంటే ప్రతి కుటుంబానికి భూమి పంపిణీ జరగాల్సిందేనని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. గురువారం ఎంబీఎన్ ట్రస్టు భవనంలో రెండవ రోజు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. మతం మతోన్మాదం ప్రభావాలు పరిష్కారాలు అనే పాఠాన్ని పిట్టల రవి బోధించారు. అనంతరం జరిగిన జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో కేటాయింపులు చేసి దళిత గిరిజనుల అభివృద్ధికి తోడ్పాటు అందించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. నేడు రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ ఫామౌజుల పేరు వేలాది ఎకరాల భూమి అభివృద్ధికి నోచుకోకుండా హద్దులు పెట్టి నిరూపయోగంగా మారిందన్నారు. ఉత్పత్తి లేక నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయన్నారు. పేదల అభివృద్ధి జరగాలంటే భూమి పంపిణీ జరగాల్సిందేనని డిమాండ్ చేశారు. నేడు కులం పేరా మతం పేరా అసమానతలు సృష్టిస్తున్న రాజకీయ పార్టీలను ఒంటరి చేయాల్సిన అవసరముందన్నారు. కుల మతాలకతీతంగా దేశ సమైక్యత సమగ్రతల కోసం పనిచేసే వారిని ప్రజలు స్వీకరిస్తారన్నారు. నల్గొండ జిల్లాలో సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై 5వ తేది నుండి 10 వరకు సమగ్ర సర్వేల నిర్వహించనున్నట్లు తెలిపారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. నాలుగు సంవత్సరాలుగా విద్యార్థుల భవిష్యత్తులతో ఆటలాడుతూ కనీసం బీటెక్ విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని దళిత గిరిజన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే నిదులు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దళితులపై దాడులు దౌర్జన్యాలు హత్యలు అత్యాచారాలు నిత్య కృత్యమైనాయని పోలీసుల కఠినంగా వ్యవహరించాలన్నారు. భవిష్యత్తులో పోలీసుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఉద్యమం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరుష రాములు ,కోడి రెక్క రాధిక, జిల్లా సహాయ కార్యదర్శిలు బొట్టు శివకుమార్, గాదే నరసింహ, దైద శ్రీను ,బొల్లు రవీందర్ ,ఒంటెపాక కృష్ణ ,పెరిగే విజయకుమార్ ,జిల్లా కమిటీ సభ్యులు దంతాల నాగార్జున, దేవయ్య ,దూరపల్లి మల్లయ్య, బొడ్డు బాబురావు దండు రవి ,వంగూరి వెంకటేష్ ,బొల్లంపల్లి రవి, శ్రీకర్, మంజుల ,సుకన్య లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థులు క్రమశిక్షణ, సమయస్ఫూర్తిని అలవర్చుకోవాలి

- డీఎస్పీ రాజ శేఖర్

నవతెలంగాణ -పెద్దవూర

జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే విద్యార్థులు క్రమశిక్షణ, సమయస్ఫూర్తిని అలవర్చుకోవాలని మిర్యాలగూడ డీఎస్పీ రాజ శేఖర్ అన్నారు. గురువారం మండలం లోని తెలంగాణ గురుకుల గిరిజన కళాశాల, పాఠశాల లో విద్యార్థుకు చదువు పై అవగాహనా కల్పించారు. ఈసందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థు ల భవిష్యత్తుకు మొదటి మెట్టు ఇంటర్మీడియట్ అన్నారు. ఇంటర్ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదవాలని, విద్యార్థి భవిష్యత్తుకు ఇంటర్ కోర్స్ టర్నింగ్ పాయింట్ అని అన్నారు. సమయస్ఫూర్తితో చేసే పనులు ఎప్పుడూ సత్ఫలితాలే ఇస్తాయన్నారు. ఫోన్లతో కాలక్షేపం చేయకుండా పుస్తకాలతో కుస్తీ పట్టాలని, అలాచేస్తే జ్ఞానం పెరుగుతుందన్నారు. జీవితంలో త్వరగా ఉన్నత స్థాయిల్లో సెటిల్ కావాలనుకునే విద్యార్థులు చదువులపై ధ్యాస పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వీరబాబు ,ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రామ చంద్రరావు పాల్గొన్నారు.

బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ -చిట్యాలటౌన్

మండలంలోని ఆరేగూడెంకు చెందిన ఎడ్ల మహేష్ ఈ మధ్య కాలంలో గుండెపోటు తో మరణించారు. ఎడ్ల మహేష్ తోటి మిత్రులు రూ.50వేలు కుమార్తె మానసకు పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్ డిపాజిట్ చేసి సంబంధిత పత్రాలను గురువారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మిత్రులు నాగంపల్లి కిషోర్, నీలకంఠం లింగస్వామి , చేకూరి గణేష్, ఎడ్ల రాములు,గుండెపురి లింగస్వామి, గుండెపురి కిరణ్, కంబాలపల్లి శ్రీనివాస్, కాసరబాధ నరేష్, గ్రామ పెద్దలు పిషాటి మాధవరెడ్డి, ఆరూరి స్వామి, రాచమల్ల జానయ్య, సప్పిడి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నాయకులపై అక్రమ కేసులు, సస్పెన్షన్ ఎత్తివేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్



నవతెలంగాణ-మిర్యాలగూడ

హెచ్‌సీయూలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకుల పై పెట్టిన అక్రమ కేసులు, సస్పెన్షన్ ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద యూనివర్సిటీ వీసీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో వీసీ నియంత్రత్వ పోకడలు అలంబిస్తున్నాడన్నారు. విద్యార్థులపై కేసులు పెట్టిన మరుసటి రోజే సస్పెన్షన్ చేయడం సరైనది కాదన్నారు. సమస్యలపై ప్రశ్నిస్తే వెలివేస్తారని, సస్పెన్షన్ ఎత్తివేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థులు హక్కులు తెలియజేయడానికి ఎన్నుకున్న యూనివర్శిటీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు అతీక్ అహ్మద్, ఎస్ఎఫ్ఐ యూనిట్ కార్యదర్శి కృపా జార్జ్ వీరీతో పాటు మరో 8 మంది విద్యార్థులు 6 నెలలు సస్పెన్షన్, రూ.10వేల ఫైన్ విధించడం విద్యార్థుల చదువులకు నష్టం కల్గించే చర్యలన్నారు. సస్పెన్షన్ చేసిన విద్యార్థులు అట్టడుగు నిరుపేద సామాజిక నేపథ్యం ఉన్న కుటుంబాల నుండి వచ్చిన వారన్నారు. తక్షణమే విద్యార్థులపై విధించిన సస్పెన్షన్ రద్దు చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ ,మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ ,దామచర్ల మండల కార్యదర్శి వీరన్న సిపాయి ,తరుణ్ సాయి, రఘు, మహేష్, కళ్యాణ్ ,కార్తీక్ ,కవిత, కావ్య ప్రసన్న ,మధుమతి, నవ్య పాల్గొన్నారు.

భూ వివాదాలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలి

- డీఎస్పీ శివరాంరెడ్డి



నవతెలంగాణ -శాలిగౌరారం

భూ వివాదాలను కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూమి వివాదాలు ఉంటే కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. భూమిని సేద్యం చేసుకుంటూ కబ్జాలో ఉన్న రైతులను ఇబ్బంది గురి చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూ వివాదాలను గ్రామ స్థాయిలో నే సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. రైతులు ఒకరినొకరు సహకరించుకొని భూ తగాదాలను ప్రశాంతంగా పరిష్కరించుకోవాలన్నారు. నల్గొండ డివిజన్‌లో క్రైమ్‌ను తగ్గించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని, పావురాలగూడెం, భైరవునిబండ గ్రామంలో భూ వివాద గెట్లను పరిశీలించి కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ఆయన వెంట శాలిగౌరారం ఎస్ఐ వాసా ప్రవీణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ఇసుక డంప్‌లు సీజ్

నవతెలంగాణ -నార్కట్‌పల్లి



మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో అక్రమంగా నిలువ ఉంచిన ఇసుక డంప్ లను గురువారం స్థానిక పోలీసులు రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన విరాల ప్రకారం.. గ్రామంలో 12 ప్రాంతాల్లో కొంతకాలంగా నిలువ చేసి ఉంచారన్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు నార్కట్ పల్లి పోలీస్ వారు , రెవెన్యూ అధికారులు కలిసి అక్ర మంగా నిల్వచేసిన ఇసుక డంపులను పరిశీలించి పంచనామ నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఇసుక సుమారు 250 ట్రాక్టర్ల వరకు ఉంటుందని స్థానిక ఎస్సై అంతిరెడ్డి పేర్కొన్నారు. ఇసుక డంప్‌లు సీజ్ చేసినవారిలో ఆర్ఐ తరుణ్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మిర్యాలగూడ నందు వివిధ సబ్జెక్టలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ (ఎఫ్ ఏ సి) డా.బిక్షమయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు-1, కామర్స్-2, కంప్యూటర్ సైన్స్-1పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. పీజీ లో 55 శాతం, ఎస్సీ, ఎస్టీలు అయితే 50శాతం మార్కులు ఉన్నవారు అర్హులు అని చెప్పారు. నెట్, సెట్, పీహెచ్‌డీలతో పాటు బోధనా అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కలవారు వచ్చే నెల 3వ తేదీ సాయంత్రం 4:30 గంటల నిమిషాలలోపు దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు. ఇంటర్వ్యూ తేదీ దరఖాస్తులు చేసిన అభ్యర్థులకు తెలియజేస్తామని తెలిపారు.

నకిరేకల్ : నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాసరావు తెలిపారు. కళాశాలలో కామర్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్, జువాలజీ, మ్యాస్, ఇంగ్లీష్, తెలుగు సబ్జెక్టులలో బోధించుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత సబ్జెక్టులలో పీజీలో 55శాతం ఉత్తీర్ణ పొంది ఉండాలని పేర్కొన్నారు. జులై ఒకటవ తేదీ సాయంత్రం 5 గంటల వరకు కళాశాలకు వచ్చి దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఇంటర్వ్యూ తేదీ, సమయం, ఇంటర్వ్యూ జరిగే ప్రాంతం ఫోన్ ద్వారా తెలియజేస్తామని పేర్కొన్నారు.

నవతెలంగాణ

సూర్యాపేట 2

శుక్రవారం | జూన్ 28, 2024 | www.navatelangana.com

నిబంధనలను పాటించని వారిపై చర్యలు తీసుకోవాలి

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫైర్ ఎస్ఐకి వినతి



నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా హుజూర్‌నగర్ పట్టణ పరిధిలో నడుస్తున్న స్కూల్స్, కాలేజీ, మరియు ప్రయివేట్ హాస్పిటల్, హోటల్‌ల యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫైర్ ఎస్ఐకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నవీన్ మాట్లాడుతూ పట్టణంలో విచ్చలవిడిగా అగ్నిమాపక శాఖ అనుమతి లేకుండా నడుస్తున్నందున ఏదైనా అనుకోని సంఘటనలు జరిగితే చిన్న పిల్లలు, విద్యార్థులు మరియు రోగుల ప్రాణాలకు ఇబ్బందులు కలుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. విస్తృతంగా తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని వారి అనుమతులు రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు, జిల్లా కమిటీ సభ్యులు గోబ్బి అబ్బురాం పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల సహాయక సంఘం చైర్మెన్‌గా మల్లయ్య



నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని కుంచమర్తి గ్రామ పాల ఉత్పత్తిదారుల సహాయక సంఘం చైర్మెన్‌గా కొత్త మల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య, బీఆర్ఎస్ నాయకులు అలుగుబెల్లి భాస్కర్ రెడ్డి, అలుగుబెల్లి లక్ష్మారెడ్డి, మన్నె బలరాములు, తోట జానయ్య, కొత్త రాజాలు, బత్తుల వెంకటరమణ, మన్నె వీరంజి, మన్నె నాగరాజు,గుండ గాని విష్ణు, పిట్టల సైదులు, తోట సందీప్,మన్నె గురువయ్య మరియు డైరెక్టర్స్ పెసర దయాకర్ రెడ్డి, ఏడు దొడ్ల వెంకట్ రెడ్డి, బత్తుల రాములు, మన్నే బిక్షం, మన్నే సైదులు, పిట్టల మంగమ్మ, కొత్త సత్యనారాయణ, కందుకూరు సైదులు, ఉగ్గం నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి

- అనారోగ్య రహిత జీపీలుగా తీర్చిదిద్దాలి
- అన్ని పీహెచ్‌సీలలో మందులు, టెస్టింగ్ కిట్స్ అందుబాటులో ఉంచాలి
- వనమహోత్సవానికి మొక్కలు సిద్ధంగా ఉంచాలి
- మహిళా శక్తి ద్వారా సామర్థ్యాన్ని పెంపొందించాలి
- అధికారులు సమన్వయంతో కలసి పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

అనారోగ్య రహిత గ్రామ పంచాయతీలు (జీపీ)లుగా తీర్చిదిద్దటమే ముందున్న లక్ష్యమని, అధికారులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీఓలు, జీపీ కార్యదర్శులు, మెడికల్ అధికారులతో జీపీలపై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వర్షాకాలం మొదలైనందున జీపీలలో ఎక్కడకూడా జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులతో పాటు గ్రామ, మండల స్థాయి అధికారులు కలసి పనిచేస్తూ నివారణకు కృషి చేయాలని సూచించారు. అలాగే అన్ని పీహెచ్‌సీలలో మందులు, టెస్టింగ్ కిట్స్, వైద్యాధికారులు అందుబాటులో ఉండి వచ్చే రోజులకు వైద్య సేవలందించాలని సూచించారు. ప్రతి పీహెచ్‌సీలలో ఓపీ శాతం పెరగాలని అలాగే డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫివర్స్ ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

అదేవిదంగా జీపీలలో రోజువారీ పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని, వాటర్ ట్యాంక్‌లను క్లోరినేషన్ చేపట్టాలని, వర్షం నీరు, మురుగు నీరు నిల్వను గుర్తించి తొలగించి ఆ ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లాలని సూచించారు. గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రజలకు ఉదయం పూట వాహనాల ద్వారా మెసేజ్ రూపంలో అందించాలని సూచించారు. దోమలు ఉత్పత్తి కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, గంబుషియా చేప పిల్లలు అవసరం మేరకు తెప్పించటానికి ప్రతిపాదనలు అందించాలని సూచించారు. జీపీలలో ఫాగింగ్, స్ప్రెయింగ్ తప్పక చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా త్రాగునీరు, వర్షపు, మురుగు నీరు కలుషితం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని సూచించారు. జీపీల ద్వారా చేసిన పనులకు చెల్లింపులు, వసూళ్లు ఎప్పటికప్పుడు జరగాలని సూచించారు. అదేవిదంగా పూర్తి అయిన జీపీలలో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలని, పూర్తి కానీ భవనాల పనులను పూర్తి చేయాలని తెలిపారు. పల్లెప్రకృతి వనాలు, వైకుంఠ దామాలు, సెగ్రిగేషన్ కేంద్రాలపై కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందాలని అలాగే కేంద్రాల్లో పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. జిల్లాలో వచ్చే జూలై 1 నుండి వనమహోత్సవ కార్యక్రమం ప్రారంభం కానున్నందున జిల్లాలో గుర్తించిన ప్రాంతాల్లో విరివిగా మొక్కలు నాటాలని, అన్ని నర్సరీలలో మొక్కల వివరాలు అందించాలని సూచించారు.

మహిళాశక్తి పథకం ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన మహిళ శక్తి కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నన్నారు. మహిళా శక్తి ద్వారా 14 రకాల కార్యక్రమాలు చేపడుతున్నామని వారిలో కుట్టు కేంద్రాలు, పౌల్ట్రీ మత్స్య విక్రయ అవుట్లెట్లు, టెంట్ హౌస్‌లు, మీసేవ కేంద్రాలు, మహిళా క్యాంటీన్లు ఏర్పాటు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో 4 లేదా 5 లబ్ధిదారులను గుర్తించి శిక్షణ ఇవ్వాలన్నారు. జిల్లాలో 11,000 మందికి ఈ పథకం ద్వారా ఆర్థిక బలోపేతం చేయవచ్చున్నారు. ఎంజి ఎనర్జీఎస్ కింద చేపట్టిన పనులు పంచాయతీ సెక్రటరీలు కొన్నిచోట్ల సరిగా పాల్గొనడం లేదని, పనులు పూర్తయిన వాటికి ఎఫ్‌టిఓలు జనరేట్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జూలై 1 నుండి మంచిగా పనిచేసే అధికారులకు సిబ్బందికి అండగా ఉంటానని విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండి విధులు నిర్వహించకపోతే అట్టి వారిపై చర్యలు తీసుకుంటానని, ఆకస్మికంగా గ్రామపంచాయతీలు పరిశీలిస్తానని హెచ్చరించారు. ఈ సమావేశంలో జెడ్పి సిఈఓ వివి అప్పారావు, డీఎఫ్ఓ సతీష్ కుమార్, పిడి మధుసూదన రాజు, డిపిఓ సురేష్ కుమార్, ఏడియం హెచ్ఓ నిరంజన్, ఎంపీడీఓలు, కార్యదర్శులు, ఎంపిఓలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల ముందు విద్యార్థి సంఘాలు ఆందోళన

- న్యూ విజన్ ది నెక్స్ట్ జనరేషన్ పాఠశాలలో అధిక ఫీజులు చేస్తున్నారంటూ ఆరోపణ
- పుస్తకాలు, యూనిఫామ్ అమ్ముతున్న స్టోర్ రూమ్‌లను సీజ్ చేసిన ఎంఈఓ



నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారంటూ.. పట్టణంలోని న్యూ విజన్ ది నెక్స్ట్ జనరేషన్ పాఠశాల ముందు తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ (టీఎస్ఏ) ఆధ్వర్యంలో గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా ఇన్చార్జి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎలాంటి అనుమతులు లేకుండా బుక్స్, యూనిఫామ్స్ మ్ముతున్నారని, అంతే కాకుండా తమ పాఠశాలలో సీబీఎస్ సిలబస్ కలదని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అత్యధిక ఫీజులు దండుకుంటున్నారని ఆరోపించారు. పాఠశాలకు సీబీఎస్ సిలబస్‌కు అనుమతి లేదని కానీ విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పాఠశాల అనుమతులన్నీ న్యూ విజన్‌తో ఉంటున్నాయని, కానీ విద్యార్థులకు అమ్మే బుక్స్, కోట్స్, టైబెల్టు, యూనిఫామ్ ఇతరత్రా అన్ని ఏకశిలా పాఠశాల పేరు మీద ముద్రించి విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ప్లకార్డులు పట్టుకుని ఆందోళన చేశారు. విషయాన్ని తెలుసుకున్న ఎంఈఓ సలీం షరీఫ్ పాఠశాలకు చేరుకొని బుక్స్, యూనిఫామ్ అమ్ముతున్న రూమ్‌లకు తాళాలు తీయించి రూములలో ఉన్న బుక్స్ యూనిఫార్మ్ ఇతరత్రా వాటిని పరిశీలించి వీటిని ఎలాంటి విక్రయాలు జరపవద్దని రెండు రూములకు తాళాలు వేసి సీల్ వేసి సీజ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మేకల వీరబాబు, కాసాని వెంకటేష్, మేకల వీరేష్, పందిటి నవీన్ కుమార్, గుండా రామిరెడ్డి, నమృత్‌లు పాల్గొన్నారు.

జూలై 4న దొడ్డి కొమరయ్య వర్ధంతి

- జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ పిలుపు



నవతెలంగాణ-తుంగతుర్తి

జులై 4న తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో బహిరంగ సభ పోస్టర్స్‌ను విడుదల చేసి మాట్లాడారు. నాటి నిజాం పాలనలో ఖాసీం రజ్వీ సైన్యం సహకారంతో దోపిడీ, దౌర్జన్యాలు జరుతున్న క్రమంలో విసునూరు దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా దొడ్డి కొమురయ్య నాయకత్వంలో పెద్ద ఊరేగింపు జరుగుతుండగా విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి జరుగుతున్న ఊరేగింపుపై విచ్చలవిడిగా కాల్పులు జరపడంతో ఆ కాల్పుల్లో దొడ్డి కొమరయ్య అమరత్వం పొందాడని తెలిపారు. దొడ్డి కొమరయ్య అమరత్వంతో పల్లెలన్నీ ఎరుపెక్కి 3000 గ్రామాలలో ఎర్రజెండా ఎగరవేసి గ్రామ స్వరాజ్యాలు సాధించుకున్న ఘనత సంఘానికి ఉందన్నారు. ఆనాటి వీరుల త్యాగాలు, పోరాటాలు విజయాలు ఈనాటి యువతరానికి తెలియజేయాలని, అందులో భాగంగానే జూలై 4వ తేదీ తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగే ర్యాలీ బహిరంగ సభలను విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, వేర్పుల లక్ష్మయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నరసయ్య, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కాసర్ల దుర్గయ్య, పివైఎల్ జిల్లా నాయకులు వేర్పుల పరశురాం, ఇఫ్టు నాయకులు మామిడి సుధాకర్, కమటం బిక్షం, ఎరసాని అంజయ్య,పిడిఎస్యు నాయకులు విజయ్ రెడ్డి, ప్రగతిశీల ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ గోగుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలంలో విద్యుత్ అంతరాయం

నవ తెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శుక్రవారం మండల కేంద్రమైన ఆత్మకూర్ ఎస్ నసీంపేట దాచారం తుమ్మల పెన్ పహాడ్ గ్రామాలలో విద్యుత్ నిలిపివేయనున్నట్టు మండల విద్యుత్ ఏఈ గౌతమ్ కుమార్ తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరమ్మతులు నిర్వహిస్తున్నందున కరెంటు నిలిపివేయబడుతుందని మండల వాసులకు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-మునగాల



మండల పరిధిలోని మాధవరం సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరధిలోని తిమ్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన నాగేంద్ర కుమార్(20) సూర్యాపేట నుండి బైక్ పై స్వగ్రామం వస్తున్నాడు. ఆ క్రమంలోనే మార్గమధ్యంలో మాధవరం గ్రామ శివారులో గంగమ్మ గుడి వద్ద వేగంగా వెళ్ళుతున్న కారు ఢీ కొట్టడటంతో బలమైన గాయాలైయ్యాయి. దీంతో ఆయనను 108 అంబులెన్స్ ద్వారా సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కండిషన్ సీరియస్‌గా ఉండడంతో ఆయనను హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. తల్లి తుమ్మల సోమలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

మాజీ సర్పంచ్ బిక్షంరెడ్డి వర్ధంతి

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల పరిధిలోని అన్నారం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పోగుల బిక్షం రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం కుంచాల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వారి అభిమానులు నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షం రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గ్రామపంచాయతీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామ ప్రజల చేత అనేక ప్రశంసలు పొందారు అన్నారు. గ్రామ ప్రజల అభివృద్ధికి వారి అభ్యున్నతికి నిరంతరం పాటుపడేవారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి వెంకట్, దొంగరి శ్రీనివాస్, ఉప్పుల సైదులు, బందు కృష్ణ, వెంకటరెడ్డి, పోతరాజు, మధు, సతీష్ పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా బెల్లంకొండ విజయలక్ష్మితో పాటు డైరెక్టర్లు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. వైస్ చైర్మెన్‌గా తాళ్ళ సురేష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లుగా కొడాలి మట్టయ్య, యల్లంచెరువు బాల్ రెడ్డి, షేక్ బాల సైదా, నల్లమల్ల రాజేష్, మచ్చ శ్రీను, మధుసూదన్ రెడ్డి, రామకృష్ణ, పడిగ పాటి సైది రెడ్డి, సంజీవ్ రెడ్డి, శ్రీను, వినయ్ కుమార్, సోమయ్యలు, గురువారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించే మార్కెట్ కమిటీ పాలక వర్గానికి, మార్కెట్ కార్యదర్శి టి సన్నీ వారిచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో నేరేడు చర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోణతం చిన వెంకట్ రెడ్డి,పాలక వీడు మండల అధ్యక్షుడు సుబ్బారావు,పాలక వీడు ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్,నేరేడుచర్ల జెడ్పిటిసి రాపోలు నరసయ్య,కాంగ్రెస్ నాయకులు మలోత్ మోతీలాల్, వ్యవసాయ మార్కెట్ సూపర్వైజర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పంట నమోదు వివరాలు పరిశీలన

- క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)

మండలంలోని నెమ్మికల్ గ్రామంలో గురువారం జిల్లా వ్యవసాయ అధికారి జి. శ్రీధర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు పంటల నమోదు వివరాలను పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు వానాకాలం పండిస్తున్న పత్తి, వరి, పెసర ఇతర పంటల వివరాలు సర్వే నెంబర్ల వారీగా, పంట పేరు, పంట రకం, పంట వేసిన తేదీ, నీటి వసతి మొదలైనటువంటి వివరములను నమోదు చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారులకు సూచించడం జరిగింది. నెమ్మికల్ గ్రామంలోని మన గ్రోమోర్‌లో జిల్లా వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని సూచించారు. రైతులు కూడా వ్యవసాయశాఖ ద్వారా ఆమోదం పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన బిల్లును పంటకాలం పూర్తి అయ్యేవరకు భద్రపరచుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దివ్య వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అనంతారం ప్రాథమిక పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయులు చల్లగుండ్ల సోమయ్య అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఎస్‌జీటీ, టిఓ, స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులలో భాగంగా ఎంపీపీ ఎస్ వెలిశాల గ్రామంలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్న చల్లగుండ్ల సోమయ్యను పిఎస్ హెచ్‌ఎంగా ప్రమోషన్‌పై అనంతారం ప్రాథమిక పాఠశాలలో విధులలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన విద్యార్థులకు రెండు జతల ఉచిత దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తుందన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరమణ పాల్గొన్నారు.



శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

- కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదాడులు

నవతెలంగాణ-మునగాల

ఈ నెల 30, జులై 1వ తేదీల్లో సూర్యాపేట పట్టణంలో నిర్వహించే కేవీపీఎస్ జిల్లా శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, శ్రీను, పరశురాములు, చిరంజీవి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దనియాకుల శ్రీకాంత్ వర్మ
- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వీసీ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-సూర్యాపేట

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న పలు సమస్యలపై ప్రశ్నించిన యస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులపై వీసి, పాలకవర్గం కక్షకట్టి అక్రమ కేసులు మోపి విద్యార్థులకు ఫైన్ వేసి సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమని వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దనియాకుల శ్రీకాంత్ వర్మ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక 60 ఫీట్ల రోడ్డులో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వీసీ దిష్టిబొమ్మను జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దహనం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో సమస్యలపై ప్రశ్నించిన ఎస్ఎఫ్ఐ యూనిట్ కార్యదర్శితో పాటు మరో నలుగురు ఎస్ఎఫ్ఐ నాయకులను సస్పెన్షన్ చేస్తుండంతో పాటు ఐదుగురు యూనివర్సిటీ విద్యార్థులకు 10,000 ఫైన్ వేయటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో అనేక రకాల యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలను తీసుకొని పోరాడుతున్న ఎస్ఎఫ్ఐకు విద్యార్థులు ప్రతిసారి పట్టం కడుతున్నారని పేర్కొన్నారు. అన్ని ప్యానెల్స్‌లో ఎస్ఎఫ్ఐ విజయకేతనం ఎగరవేస్తుందన్నారు. విద్యార్థుల మన్ననలు పొందిన ఎస్ఎఫ్ఐ నాయకులు యూనివర్సిటీలో పలు సమస్యలపై స్పందిస్తే వీసి, పాలకవర్గం కక్ష కట్టి విద్యార్థి నాయకులపై విద్యార్థులపై అక్రమ కేసులు మోపి విద్యార్థులకు ఫైన్ వేసి సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమన్నారు. తక్షణమే విద్యార్థులపై సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ ఇలాంటి చర్యలకు పూనుకుంటే ప్రతిఘటన తప్పదన్నారు. సస్పెన్షన్ ఎత్తివేయకపోతే దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భానోత్ వినోద్ కుమార్, గిరిజన శక్తి జిల్లా అధ్యక్షుడు దిరావత్ వెంకటేష్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వినయ్ తన్వేష్ వంశీకృష్ణ, గోపి, గౌతమ్, అరుణ్, వరుణ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

జులై 10న కార్మికుల కోర్కెల దినం

- మండల జిల్లా కేంద్రాల్లో పారిశ్రామిక వాడల్లో ధర్నాలు
- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది పిలుపు



నవతెలంగాణ-నేరేడుచర్ల

మండల కేంద్రంలోని ఆరిబండి భవన్‌లో హుజూర్నగర్ నియోజకవర్గ సీఐటీయూ జిల్లా నాయకుల సమావేశం కందగట్ల అనంత ప్రకాష్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సీఐటీయూ అఖిలభారత కమిటీ పిలుపుమేరకు జూలై 10న జిల్లా వ్యాప్తంగా అన్ని మండల పట్టణ పారిశ్రామిక కేంద్రాలతో పాటు జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించాలని, ఈ ధర్నాలో కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో మూడోసారి అధికారులు వచ్చిన బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లు, బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియను వేగవంతం చేసిందని ఆయన అన్నారు. కార్పొరేట్ మతోన్మాదులను ప్రసన్నం చేసుకోవడానికి వారికి లాభాలు కట్టబెట్టడానికి కృత నిశ్చయంతో ఉన్నదని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తున్న వేళ కార్మిక హక్కులను కాపాడుకోవడానికి దేశవ్యాప్తంగా కార్మిక పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా జులై 10న జరిగే కార్మికుల కోర్కెల దినం ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, ఎలుక సోమయ్య గౌడ్ ,జిల్లా నాయకులు షేక్ యాకూబ్, వరలక్ష్మి, ఒట్టే సైదులు, నీల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

కటాఫ్ లేకుండా రైతు రుణమాఫీ అమలు చేయాలి



- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పష్య పద్మ

నవతెలంగాణ-చిలుకూరు

ఎలాంటి కటాఫ్ లేకుండా రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పష్య పద్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో జరిగిన కౌలు రైతుల సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన సందర్భంగా ఆమె మాట్లాడారు. కౌలు రైతులకు కౌలు రైతుభరోసా వర్తింపచేయాలని, 2011 కౌలుదారు చట్టాన్ని అనుసరించి కౌలు రైతులను గుర్తించాలని వ్యవసాయశాఖ రెవెన్యూ శాఖ గ్రామసభల ద్వారా నిజమైన కౌలు రైతులను గుర్తించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 14 రకాల పంటల మద్దతుదారులు అశాస్త్రీయంగా ఉన్నాయని డాక్టర్ స్వామినాథన్ సిఫారసుల పెట్టిన పెట్టుబడికి 50శాతం మద్దతు ధర కలిపి ఇవ్వాలన్నారు. పంటలకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలన్నారు. పంటలకు పంట బీమా ఏర్పాటు చేయాలని సూచించారు. సూర్యాపేట జిల్లా రైతుసంఘం ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కౌలురైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు ప్రసాదు కొండా వెంకయ్య, బెల్లంకొండ నాగయ్య, పిల్లుట్ల కనకారావు, కట్టెకోల నాగయ్య, గుజ్జుల రవీందర్ రెడ్డి, ముక్క వీరబాబు, కౌలు రైతులు పాల్గొన్నారు.

చైర్మెన్, వైస్‌చైర్మెన్లకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఇటీవల నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ చైర్మెన్ మార్నేని రవీందర్‌రావు, వైస్‌చైర్మెన్ సత్తయ్యలను ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి గురువారం హైదరాబాదు తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ కేంద్ర కార్యాలయం అబిడ్స్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన వారికి పూలబొకే అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టెస్కాబ్ డైరెక్టర్లు పాల్గొన్నారు.



ఎంపీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంట్ ఎంపీగా ఇటీవల భారీ మెజారిటీతో గెలుపొంది డిల్లీలో ప్రమాణస్వీకారం చేసిన్న సందర్భంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని భువనగిరి కాంగ్రెస్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్ గురువారం డిల్లీలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంటులో మంగళవారం ఎంపీగా చామల కిరణ్ కుమార్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర్భంగా గురువారం భువనగిరి నాయకులు డిల్లీలోని తెలంగాణ భవన్ శబరి అత్తిథి గృహంలో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో పాటు భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పిట్టల బాలరాజు,హీరేకార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా దరఖాస్తుల ఆహ్వానం

- చేనేత,జౌళి శాఖ సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా (ఆగస్టు 7వ తేదీ) రాష్ట్ర ప్రభుత్వస్త్ర చేనేత కళకారులకు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులకు ఔత్సాహికుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చేనేత, జౌళి సహయసంచాలకులు వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. చేనేత కళాకారులకు డిసెంబర్ 31, 2023 నాటికి 30 సంవత్సరాలు నిండినవారు, 10 ఏండ్లు చేనేత రంగంలో అనుభవం కలిగి ఉండాలన్నారు. చేనేత డిజైనర్స్‌కు డిసెంబర్ 31, 2023 వరకు 25 ఏండ్లు నిండాలని, చేనేత రంగంలో 10 ఏండ్లకు తగ్గకుండా అనుభవం కలిగి ఉండాలన్నారు.పై అర్హతలు కలిగిన వారు దరఖాస్తులను నింపి, నైపుణ్యతను చాటే నమూనాలను సహాయ సంచాలకులు జిల్లా కార్యాలయానికి పంపించాలన్నారు.ఎంపికైన వారికి నైపుణ్యత ఆధారంగా అవార్డు గ్రహీతకు రూ. 25వేల నగదు, చేనేత శాలువా మెమెంటోతో సర్టిఫికెట్లతో సత్కరిస్తామన్నారు.

నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు

- జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితీ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రయివేట్‌రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వారికి ఈనెల 29వ తేదీన ఉదయం ఉదయం 11 గంటలకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు జిల్లా ఉపాధికల్పనాఅధికారి సాహితి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 35 ఏండ్ల లోపు యువకులకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ 28 ఖాళీలకు పదవ తరగతి అర్హతతో 15000 జీతంతో పాటు ఇతర అలవెన్స్, గ్రూప్ లీడర్స్ రెండు ఖాళీలకు గాని డిగ్రీ అర్హత రూ.24 వేలతో పాటు ఇతర అలవెన్స్ ఉంటాయన్నారు. టీం లీడర్ ఒక పోస్ట్ గాను డిగ్రీ అర్హత సేల్స్‌లో రెండేండ్ల అనుభవం కలిగి ఉండాలన్నారు.వారికి రూ.6లక్షల వేతనం ఏడాదికి ఇస్తామన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 29న తేదీన తమ విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్‌కాపీలతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు.

రెవెన్యూ డివిజన్ హామీని అమలు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ కేంద్రాన్ని, రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని ఆలేరు రెవిన్యూ డివిజన్ సాధన కమిటీ కన్వీనర్ పసుపునూరు వీరేశం అన్నారు.ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో గురువారం వైఎస్ఎన్‌గార్డెన్ వద్ద అఖిలపక్ష కమిటీ అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి ఆలేరు ప్రజలకు హామీ ఇచ్చారని, అమలుచేయాలని పేర్కొన్నారు.ఎమ్మెల్యేగా గెలిచి 9 నెలలు కావొస్తున్నా ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సంబంధించి, ఇంతవరకు ఎలాంటి ప్రభుత్వ ప్రకటన రాకపోవడం శోచనీయమని తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి ఎమ్మెల్యే గొంగిడి సునీతఆలేరు రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించి, ఆలేరు ప్రజలను మోసం చేసిందన్నారు.ఆలేరు అన్ని రంగాల్లో పూర్తిగా వెనకబడిపోయినదని, ఆలేరు అభివృద్ధి జరగాలంటే ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు అయితే తప్ప వేరే అవకాశం లేదని ఎమ్మెల్యేబీర్ల ఐలయ్య ఎన్నికల ముందు, ఎన్నికల తర్వాత పలుసార్లు మీడియా సమావేశంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు రాచకొండ జనార్దన్, ఎండి సలీం, చెక్కా వెంకటేష్, మొరిగాడి చంద్రశేఖర్, కెమెడి ఉప్పలయ్య, కళ్లెపు అడవయ్య, పంగరవి, కామిటికార అశోక్, సముద్రాల సత్యం,గంప కృష్ణ,అయిత వెంకటేష్, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.



గీత కార్మికునికి తీవ్ర గాయాలు

- కామినేని ఆస్పత్రికి తరలింపు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కి మెరపెడుతూ ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడటంతో తీవ్రకాయలైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..రోజు మాదిరిగానే వృత్తిలో భాగంగా గ్రామానికి చెందిన గీత కార్మికులు పబ్బు నర్సింహతాటి చెట్టు పై నుండి కింద పడడంతో తీవ్రగాయాలయ్యాయి.క్షతగాత్రున్ని 108 వాహనంద ద్వారా రామన్నపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. స్థానిక డాక్టర్లు పరిశీలించి పరిస్థితి విషమంగా ఉందని తెలుపడంతో హైదరాబాద్ కామినేని ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు బావుండ్లపల్లి బాలరాజు, జిల్లా నాయకులు కునూరు మల్లేశం, ఎర్ర రవీందర్, కునూరు గణేష్ స్థానిక హాస్పిటల్‌లో గాయపడ్డ ఈత కార్మికుని పరామర్శించారు.నర్సింహ కుటుంబానికి ప్రభుత్వం చెల్లించే ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించి ఆదుకోవాలని కోరారు.



కంచర్ల సత్తయ్యకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సర్నేనిగూడెం గ్రామానికి చెందిన కంచర్ల సత్తయ్య ఇటీవల తాటిచెట్టు పై నుండి ప్రమాదవశాత్తు కిందపడి తీవ్ర గాయాలు కావడంతో కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఆధ్వర్యంలో గురువారం రూ.20 వేల ఆర్థికసాయాన్ని ఎక్సైజ్ సీఐ బాలాజీనాయక్, ఎస్సై శంకర్ అందజేశారు.ఈ సందర్భంగా కేఏఎన్ఏ ప్రతినిధులకు కేజీకేఎస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలగోని జయరాములు, కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్‌అమెరికా ట్రస్టు సభ్యులు, కేజీకేఎస్ భువనగిరి జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు భావనపల్లి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు పల్సము స్వామి, వలిగొండ సొసైటీ అధ్యక్షులు కొండూరు అంజయ్య, సర్నేనిగూడెం అధ్యక్షులు గంగాదేవి జమ్మయ్య, నాయకులు కూనూరు మల్లేశం, నీలరాజు, ఎక్సైజ్ సిబ్బంది అనిల్‌కుమార్, నర్సింహులు, సోని తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ బింగి రవి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ బింగిరవి జన్మదిన వేడుకలు గురువారం నిర్వహించారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ మొగులగాని మల్లేష్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ గ్యాదపాక నాగరాజు, డైరెక్టర్ బిస కృష్ణంరాజు, సుదర్శన్, బలరాజ్, సాయి, రామ్‌సింగ్, మధు, కటకం బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఎరువులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మోత్కూర్

రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ మోత్కూర్ ఆధ్వర్యంలో గురువారం సంఘ 23 కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు పేలపూడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు హాజరై మాట్లాడారు.20 సంవత్సరాలనుండి సంఘం లావాదేవీలు పెట్రోల్ బంకు పునరుద్ధరణ గోదాం నిర్మాణం, సంఘం కార్యవర్గ సభ్యులు కార్యవర్గంతో చర్చించి తీర్మానించి ఆమోదించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు పేలపూడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొత్తపంట రుణాలకు రెండు కోట్లు రూపాయలు నల్గొండ జిల్లా సహకార బ్యాంకు ద్వారా మంజూరు చేయుటకు ఎమ్మెల్యేను కోరామన్నారు.సంఘం సభ్యులకు రైతులకు ఎరువులు సకాలంలో అందుబాటులో ఉన్నాయన్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంఘంలో సభ్యులు తీసుకున్న అన్ని రకాల అప్పులు విధిగా సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి తోడ్పడాలన్నారు.ఈకార్యక్రమంలో డైరెక్టర్లు గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, కారుపోతుల ముత్తయ్య తాళ్లపల్లి స్వామి, జిట్ట లక్ష్మయ్య, బండ పద్మ, భూషిపాక సుజాత ఆకుల వెంకటేశ్వర్లు, పురుగుల మల్లయ్య, దేవ సరి రాములు, సంఘం కార్యదర్శి కే వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి రేగుసిద్ధులు సాయం

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలకేంద్రం (బంటుగూడెం)కు చెందిన గొల్లన నరసమ్మ అనారోగ్యాలతో మరణించగా గురువారం కుటుంబానికి రేగు సిద్దులు 50 కేజీల బియ్యం అందజేశారు.అదేవిధంగా రైతుబంధు సమితి అధ్యక్షులు మండల అధ్యక్షులు గౌటేలక్ష్మణ్ వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో సందిల భాస్కర్ , గజ్జల రాజు,కర్రె కనకయ్య, పాండవుల బిక్షపతి, గొల్లెన రవి , ఎల్మ రాజు,స్వామి ,బిక్షపతి, నర్సింలు , పెంట ఐలయ్య సోమయ్య , ప్రశాంత్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు గనుల వేలం ఆపాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

కేంద్ర ప్రభుత్వం బొగ్గుగనుల వేలం ప్రక్రియను వెంటనే ఆపేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో జి.శ్రీనివాసచారి అధ్యక్షతన నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రెండోసారి గెలిచినప్పుడు నేషనల్ పైప్‌లైన్ పేరుతో 110 ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేయాలని నిర్ణయించిందన్నారు. నష్టాలు వచ్చే పరిశ్రమల కాక లాభాలతో నడుస్తున్న పరిశ్రమలను అమ్మాలని నిర్ణయించిందన్నారు. మూడోసారి గెలిచాక మరింత ఉత్సాహంగా ప్రయివేటీకరణకు పూనుకున్న దన్నారు.రాష్ట్రానికి చెందిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి మంచిర్యాల జిల్లాలోని శ్రావణపెల్లి గనులను వేలం వేస్తామంటుందన్నారు. ఆ వేదిక పైన రాష్ట్ర ఉమ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉండటం, ఆయన నోరు మెదపకపోవడం ప్రయివేట్‌కు మద్దతుగా మాట్లాడడం దురదృష్టకరమన్నారు.బీజేపీ, కాంగ్రెస్ ప్రయివేటీకరణవిషయంలో ఒకే వైపు అడుగులు వేస్తున్నాయన్నారు.బొగ్గు గనుల వేలం పాటను నిరసిస్తూ ఈనెల 29న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరునర్సిరెడ్డి, మండల కార్యదర్శి దోడయాదిరెడ్డి, మండల కమిటీ సభ్యులు చింతకాయల నర్సింహ,ఐతరాజు గాలయ్య,పిట్ట రాములు, మల్లెపల్లి లలిత తదితరులు పాల్గొన్నారు.



ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

- కలెక్టర్ హనుమంత్ కే.జెండగే

నవతెలంగాణ-మోత్కూర్

ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ హనుమంత్ కే.జెండగే రెవెన్యూ అధికారులను ఆదేశించారు.గురువారం ఆయన మోత్కూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు.సందర్శించి ధరణి పెండింగ్ దరఖాస్తులను, ధరణి రిజిస్ట్రేషన్లను పరిశీలించారు. ధరణి మోడ్యూల్ సంబంధించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డి.రాంప్రసాద్, ఆర్ఐ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



పాతగుట్ట రోడ్డు నిర్మాణం చేయాలని వినతి



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

పూర్తిగా శిథిలమైన పాతగుట్ట రోడ్డును తక్షణ నిర్మాణం చేయాలని సీపీఐ,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరు నెలల లోపు డబుల్ రోడ్డు వేసేందుకు కృషి చేస్తానని ప్రస్తుతం తాత్కాలిక మరమ్మతులు చేపడతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ,బండి జంగమ్మ, నాయకులు బబ్బూరి శ్రీధర్, పేరబోయిన మహేందర్, గోరేటి రాములు,గోపగానిరాజు,ఆరే పుష్ప, మాటూరు మల్లయ్య,రాయగిరి బాలకృష్ణ,కళ్లెం కాటం,గుండు అంజయ్య ,కొన్నే ముత్యాలు,నోముల సత్యనారాయణ పాల్గొన్నారు.

లైట్‌వెయిట్ ఇటుకల తయారీ కంపెనీ ప్రారంభం

నవతెలంగాణ-తుర్కపల్లి

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామంలో జేపీఆర్ లైట్ వెయిట్ ఇటుకల తయారీ కంపెనీని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కంపెనీ యజమానులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనస్వాగతం పలికారు.కంపెనీని ప్రారంభించిన తర్వాత కంపెనీలో ఇటుకల తయారీ విధానాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ శంకర్‌నాయక్,ఎంపీటీసీ మోహన్‌బాబునాయక్, నాయకులు భాస్కర్‌నాయక్, కొమిరిశెట్టి నరసింహులు, మండల



నాయకులు పాల్గొన్నారు.

శ్రీ సాయి ఆటోమొబైల్ వర్క్‌షాప్ ప్రారంభం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో గురువారం మెయిన్‌రోడ్డు పాలశీతలీకరణ కేంద్రం సమీపంలో శ్రీ సాయి ఆటోమొబైల్ వర్క్‌షాప్‌ను ఆలేరు మాజీ సర్పంచులు ఆకవరం మోహన్‌రావు, సందుల సురేష్ లు ముఖ్యఅతిథిలుగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో షాపు నిర్వాహకులు చాగంటి కృష్ణ, స్థానికులు ఎగిడి శ్రీశైలం, దాసి శంకర్,సత్యనారాయణ, బీజాని మధు తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు, సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలంలోని చౌళ్లరామారం గ్రామంలో జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం,స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ నిధుల నుండి కల్వర్టు,సీసీరోడ్డు నిర్మాణపనులకు గురువారం జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, ఎంపీపీ దర్శనాల అంజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ ప్రధానకార్యదర్శి చెగోని సత్యంగౌడ్, చిర్రగూడూరు మాజీ సర్పంచ్ ఖమ్మంపాటి పరమేష్, నర్సిరెడ్డి మందుల కిరణ్, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రల పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నులి పురుగుల నిర్మూలన కొరకు మండలకేంద్రంలో గురువారం ఆల్బెండజోల్ మాత్రలు విద్యార్థులకు, ఎంపీహెచ్ ఫిమేల్ నిర్మల ఆధ్వర్యంలో ఏకశిలా విద్యాలయంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులిపురుగుల నివారణ కొరకు మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని మాప్ అఫ్ డే కార్యక్రమం ఏకశిల విద్యాలయం, బీసీ వెల్ఫేర్ పాఠశాల, అంగన్‌వాడీ స్కూల్, ఎస్ఆర్ కళాశాలలో నిర్వహించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏకశిల హైస్కూల్ ఉపాధ్యాయులు వంశీ, నవీన్, సిద్దేశ్వర్, శివాజీ,ఎంపీహెచ్ ఫిమేల్ నిర్మల, ఆశా కార్యకర్తలు సంతోష, వైష్ణవి, విద్యార్థులు పాల్గొన్నారు.

దూదివెంకటాపురంలో వాటర్‌ప్లాంట్ ప్రారంభం

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని దూదివెంకటాపురం గ్రామంలో బాలవికాస్ హైదరాబాద్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వినోద్‌రెడ్డి సహకారంతో గురువారం వాటర్ ప్లాంట్‌ను ఎంపీటీసీ ఎర్రోళ్ల స్వరూపబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా బాలవికాస్ సంస్థ ప్రతినిధులకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఇరగదిండ్ల వెంకటేష్, కుమారులు రాజు లక్ష్మణ్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సంస్థ సిటీ డైరెక్టర్ బూడిద వెంకటేష్, మాజీ ఎంపీపీ ఊకంటి అరుణ బుచ్చిరెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారి భరత్ కుమార్, కార్యదర్శి చక్రిధర్, నాయకులు కటుకూరి బాల నరసయ్య, దుంగలపల్లి చంద్రమౌళి, బొమ్మకంటి భిక్షపతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలు అమలుచేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ అంశాలను తక్షణమే ప్రజలకు అమలు చేయాలని సీపీఐ జిల్లా నాయకులు చెక్క వెంకటేష్ అన్నారు. ఆలేరు పట్టణంలో గురువారం ఆ పార్టీ కార్యాలయంలో మహిళా సమైక్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే ఆర్ గ్యారంటీ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆలేటి పూలమ్మ ,బాలమని, తుమ్మల నాగమణి , ఎండి జాంగిరిబి ,లక్ష్మి ,సావిత్రి ,బోడ్డు ఆంజనేయులు పాల్గొన్నారు.

సీఐటీయు రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-రామన్నపేట

వచ్చే నెల 27, 28వ లలో రామన్నపేట పట్టణంలో నిర్వహించే సీఐటీయూ జిల్లా విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలనిఆ సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు.స్థానిక సీఐటీయూ మండల కార్యాలయంలో గురువారం ఆహ్వాన సంఘం సమావేశం నాయకులు గొరిగే సోములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన లేబర్ కోడ్ మూలంగా వంద మంది ఉంటేనే యునియన్ రిజిస్ట్రేషన్ చేయాలనే నిబంధన మూలంగా అసంఘటిత కార్మికులు ఐక్య ఉద్యమాలు చేయకుండా కుట్ర చేస్తున్నారన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు, మెడికల్ ఎంప్లాయిస్,అంగన్‌వాడీ టీచర్లకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలన్నారు. లేబర్ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న క్లయిమ్‌లను పూర్తి చేసి ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభించే కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించేందుకు, ప్రస్తుత రాజకీయ అంశాలపై కార్మికులకు అవగాహన కల్పించేందుకు రామన్నపేటలో సీఐటీయూ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు పొట్ట యాదమ్మ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాష, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య, ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె సోములు, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, బత్తుల దాసు, బందెల భిక్షం, రైతుసంఘం మండల అధ్యక్షులు గన్నెబోయిన విజయభాస్కర్, గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావండ్లపల్లి బాలరాజు, నకిరేకంటి రాము, వేములసైదులు, బూడిద భిక్షం, గొరిగె మల్లేష్, పిట్టల శ్రీను, బైకాని నర్సింహ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



రైతుల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్సే

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-మోత్కూర్

సింగిల్ విండో అవకతవకలపై విచారణకు కమిటీవేయాలని ప్రభుత్వానికి నివేదిక మోత్కూర్ సింగిల్ విండోలో 20,25సంవత్సరాలుగా పేరుకు పోయిన అవకతవకలపైవిచారణకు కమిటీ వేయాలని పాలకవర్గ తీర్మాణాన్ని ప్రభుత్వానికి పంపుతున్నట్లు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు తెలిపారు. అయన మోత్కూర్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాహుల్‌గాంధీ వరంగల్ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు రూ రెండు లక్షల రుణమాఫీ ప్రక్రియ జూలై నెలలో ప్రారంభం అయ్యి ఆగస్టు 15నాటికీ పూర్తి కానుందన్నారు. రైతులను ఆదుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ముందువరసలో నిలుస్తున్నారని తెలిపారు. రైతుల పక్షాన నిలబడివారికి మేలు చేసేది కాంగ్రెస్ అన్నారు.ఉమ్మడి మోత్కూరు మండలం నుండి మాజీ మంత్రి కొమ్ము పాపయ్య ఉప్పు నూతల పురుషోత్తం రెడ్డి, ప్రస్తుతం తను ఎమ్మెల్యేలుగా గెలిచామని తెలిపారు. పంచాయతీరాజ్ రోడ్ల రెన్యువల్ మరమతులకు మంత్రి సీతక్కను కలిసి విన్నవించనున్నట్లు తెలిపారు.30 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలని ఆరోగ్యశాఖ మంత్రిని కలిసి విన్నవించానని మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.మోత్కూర్‌ను మోడల్ సిటీగా చేయనున్నట్లు,తెలిపారు.ఆయన వెంట సింగిల్ విండో చైర్మెన్ పేలపుడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు పైళ్ళ సోమిరెడ్డి,డాక్టర్ జి లక్ష్మీనరసింహారెడ్డి, యాదిరెడ్డి అవిశెట్టి అవిలుమల్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి కేటాయించాలి

నవతెలంగాణ-ఆలేరు టౌను

ప్రభుత్వ విప్పు ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు రెండవ దశ మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి కేటాయించాలని ఆలేరు ఇలా పక్ష కో కన్వీనర్ ఎండి సలీం గురువారం ఆలేరు మండల కేంద్రంలో ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సేవలో ముందుండి ,ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పలువురు పేద ప్రజలను ఆదుకుంటున్న బీసీ, కురుమ సామాజిక వర్గానికి చెందిన ఆలేరు ఎమ్మెల్యే మంత్రి పదవికి అర్హుడన్నారు.ఆయనకు మంత్రి పదవి ఇస్తే ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

29న భువనగిరిలో ఆరోగ్యసదస్సు

నవతెలంగాణ-భువనగిరి

ప్రముఖ ప్రకృతి వైద్యులు డాక్టర్ రామచంద్ర డాక్టర్ పద్మ ఆధ్వర్యంలో ఈనెల 29 శనివారం స్థానిక రావిభద్రారెడ్డి ఫంక్షన్‌హాల్ నల్లగొండ రోడ్డు నందు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 నుండి 12 గంటల వరకు సదస్సు కొనసాగుతుందని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడి పలు నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్‌వైద్యం పేరుతో ఆర్థికంగా చితికిపోయి నానాయాతన పడుతున్నారన్నారు.అలాంటి వారు తప్పకుండా ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు గురువారం భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ మెరుగు మధు మాట్లాడుతూ ప్రజారోగ్యం లక్ష్యంగా గాంధీ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ప్రకృతి వైద్య ఆరోగ్య సదస్సుకు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు, ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకునే మార్గాలను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. సదస్సు ప్రారంభ కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి,గాంధీ సంస్థల చైర్మెన్ డాక్టర్ గున్న రాజేందర్‌రెడ్డి,ప్రముఖులు హాజరుకానునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి సలావుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు కొత్త బాల్రాజ్, కే.సుభాష్, డాక్టర్ టి.సురేందర్ పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని వినతి

నవతెలంగాణ-మోత్కూర్

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూర్ ప్రదీప్ శర్మ, పంగ నర్సింగరావు గురువారం మోత్కూర్ కు విచ్చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు వినతిపత్రం అందజేశారు.అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు.వినతిపత్రం అందజేసిన వారిలో కోశాధికారి గుండు ప్రసాద్, సహాయకార్యదర్శి ఆకవరం శ్రీనివాసచారి, కాపర్తి సైమన్, కార్యవర్గ సభ్యులు కూరెళ్ళ వెంకటేష్, చేపూరి అనిల్, కూరెళ్ళ విష్ణు, వారాలరాకేష్, అవిశెటి యాదగిరి, ఘనగాని రాకేష్, కూరెళ్ల రాజశేఖర్, జి నాగరాజు, సాయి ఉన్నారు.



స్కూల్ బ్యాగులు, ప్లేట్స్, పలకలు పంపిణీ

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం కాచారం గురువారం అజయ్ మెమోరియల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రైమరీ స్కూలు, అంగన్వాడి స్కూల్ విద్యార్థులకు అజయ్ ఫౌండేషన్ సభ్యుల సహకారంతో స్కూల్ బ్యాగులు, ప్లేట్స్, పలకలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఫౌండేషన్ వారు మాట్లాడుతూ కార్యక్రమానికి సహకరించిన ఫౌండేషన్ సభ్యులకి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఇంక ముందు జరగబోయే కార్యక్రమాలకు ఇదేవిధంగా సభ్యుల సహకారం ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, కుటుంబసభ్యులు, స్కూల్‌స్టాప్ తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలో ఏబీ స్విచ్‌బోర్డులు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు పట్టణంలో ఏబీ స్విచ్‌బోర్డులు ఏర్పాటుచేయాలని బీసీ రిజర్వేషన్ సాధనసమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మోత్కూరుకు వచ్చిన స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్‌కు ఆ సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని, త్వరలో ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో గీత సొసైటీ సంఘం మాజీ అధ్యక్షులు బుర్ర యాదయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



బత్తాయి సాగుతో నష్టపోతున్న రైతులు

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

బత్తాయి సాగుతో అధికదిగుబడి రాక రైతులు భారీగా నష్టాలు చవిచూస్తే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రస్తుత రకంలో బత్తాయి సాగు లాభసాటిగా లేదని దిగుబడి రాక రైతాంగం అనేక నష్టాలను చవిచూస్తుంది. గురువారం తిప్పర్తి మండలం తిప్పలమ్మగూడెం గ్రామంలో రైతు గుర్రం శ్రీనివాస్‌రెడ్డి ఏడేండ్లుగా డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్శిటీ అనుబంధ సంస్థ మహానంది రీసెర్చ్ సెంటర్ నుండి బత్తాయి మొక్కలు తెచ్చి సాగు చేశారు. ఏడేండ్లుగా ఎలాంటి పూత, కాత లేదు. దిగుబడికి నోచుకోక పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు. దీంతో అప్పులఊబిలో చిక్కిపోయానని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తన తోటను సందర్శించిన హార్టికల్చర్ బృందానికి తోట సాగులో ఎదుర్కొంటున్న ఇబ్బందులను పూర్తిగా వివరించారు. తను ఏడేండ్లుగా సుమారుగా రూ.28 లక్షలు నష్టపోయాయని వాపోయారు. అనంతరం ఈ బృందం తోటను పరిశీలించి బాధితరైతు ప్రధానంగా మాదృష్టికి తీసుకొచ్చిన సమస్యలలో కాయ సైజుకు రాకపోవడం, కాయ పసుపురంగలోకి మారి రాలిపోవడం వంటివి వాస్తవమేనని తేలింది. వీటిపై మా బృందం క్షుణ్ణంగా పరిశీలించి రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతపురం రీసెర్చ్ స్టేషన్ నుండి రైతుకు అందించిన బత్తాయి రకంపై మీడియామిత్రులు



అనంతపురం రీసెర్చ్ స్టేషన్ ప్రిన్సిపల్ సైంటిస్టు సుబ్రహ్మణ్యంను అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా దాటవేసే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా హార్టికల్చర్ అధికారిణి సంగీతలక్ష్మీ ఆధ్వర్యంలో ఏర్పడిన హార్టికల్చర్ బృందం, అనంతపురం రీసెర్చ్ స్టేషన్ ప్రిన్సిపల్ సైంటిస్టు సుబ్రహ్మణ్యం, మహానంది రిసెర్చ్ స్టేషన్ ప్రిన్సిపల్ సైంటిస్టు ముత్యాలనాయుడు, కొండమల్లేపల్లి రిసెర్చ్ స్టేషన్ హెడ్ రాజాగౌడ్, హార్టికల్చరిస్టు డాక్టర్ జ్యోతి పాల్గొన్నారు.

బత్తాయి రకంలో సమస్యలేదు

అనంతపురం రీసెర్చ్ స్టేషన్ ప్రిన్సిపల్ సైంటిస్టు సుబ్రహ్మణ్యం

మా అనంతపురం రీసెర్చ్ స్టేషన్ నుండి రైతుకు అందించిన బత్తాయి రకంలో(రంగాపూర్ సాతుగుడి) జాతిలో సమస్యల్లేవు. బేసికల్‌గా రంగాపూర్ రకం సాగు చేసిన 8 ఏండ్ల తర్వాత దిగుబడి వస్తుందని రైతు ఆందోళన చెందుతున్నాడు. రైతు చెప్పే సమస్యలకు ఇప్పటికిప్పుడు మా వద్ద సమాధానం లేదు.



గతంలో ఎక్కడా ఈసమస్య ఉత్పన్నం కాలేదు

నల్లగొండ జిల్లా హార్టికల్చర్ అధికారిణి సంగీతలక్ష్మీ

గతంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎక్కడా ఈసమస్య ఉత్పన్నం కాలేదు. ఈ సమస్య రెండుమూడేండ్లగా బాగా తీవ్రతరమవుతుంది. విషయాన్ని రైతు మా దృష్టికి తీసుకొచ్చిన వెంటనే సంబంధిత సైంటిస్టులను సంప్రదించి పరిష్కారానికి కృషి చేస్తున్నాం. బత్తాయి రైతు గుర్రంశ్రీనివాస్‌రెడ్డి ఎదుర్కుంటున్న సమస్యకు మా వద్ద పరిష్కారం లేదు. అందుకే హార్టికల్చర్ డైరెక్టర్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు బత్తాయితోటను పరిశీలించాం. సత్వరమే సమస్యకు పరిష్కారం చూపిస్తాం.

బత్తాయి సాగు జోలికి పోవద్దు

డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్(తిరుపతి) యూనివర్శిటీ మొక్కల జోలికి అసలే పోవద్దు

రైతు-గుర్రం శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ జిల్లాలో బత్తాయి సాగుకు మిగతా రైతులు ఆసక్తి చూపొద్దని బత్తాయిరైతు గుర్రం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. బత్తాయి రైతులు నాణ్యమైన మొక్కలు, ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న అగ్రికల్చర్ రిసెర్చ్ స్టేషన్‌లే అందించలేని పరిస్థితి ఏర్పడింది. డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్స్ యూనివర్శిటీ అనుబంధ రిసెర్చ్ సెంటర్ల నుండి ఎలాంటి మొక్కలను రైతులు కొనుగోలు చేయొద్దని, గత ఏడేండ్ల కింద కొనుగోలు చేసిన రైతుగా, ఆర్థికంగా నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బత్తాయి సాగు చేశామంటే కోరి నష్టాలను కొనితెచ్చుకున్నట్లేనని సూచించారు. అదేవిధంగా నల్లగొండ జిల్లా పరిధిలో తిరుపతి యూనివర్శిటీ, అనుబంధ సంస్థలైన మహానంది రీసెర్చ్ స్టేషన్, అనంతపురం రిసెర్చ్ స్టేషన్, వెంకటగిరి రిసెర్చ్ స్టేషన్, తిరుపతి రిసెర్చ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా మొక్కలు కొనుగోలు చేసి బత్తాయి సాగు చేసి ఇబ్బందులకు గురైతున్నట్టయితే తన మొబైల్ నెంబర్ 9490099043కు సంప్రదించాలని కోరారు. ఈ సమస్యలపై మనమంతా ఏకమై సమిష్టిగా పోరాటం చేద్దామని రైతులను కోరారు. ఇప్పటికే నల్లగొండ జిల్లాలో ఈ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారు 40 మంది నేరుగా తనతో టచ్‌లో ఉన్నారని, ఇంకా ఎవరైనా ఉంటే తనను సంప్రదించొచ్చని తెలిపారు.

రైతులను రాజులుగా చేయడమే ధ్యేయం

నవతెలంగాణ-మద్దిరాల

రైతులను రాజులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నేపర్తి జ్ఞాన సుందర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో రైతులు మహిళలతో కలిసి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఏక కాలంలో రెండు లక్షల రుణ మాఫీ, అదేవిధంగా గతంలో 5 లక్షలు ఉన్న ఆరోగ్య శ్రీ పథకాన్ని పది లక్షలకు, మహిళలకు ఉచితంగా బసు సౌకర్యం, 500 గ్యాస్ సిలిండర్ సౌకర్యం పంటలకు బీమా సౌకర్యం, రైతు మీద ఎలాంటి భారం లేకుండా అంతా ప్రభుత్వమే భరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు అంగిరేకుల వెంకన్న మాజీ సర్పంచ్ ప్రమీల, బోయిని తిరుమలేష్ సాయి బాబా ఉబ్బని జాన్, వెలుగు వీరన్న మాజీ ఉప సర్పంచ్ అనిత, డాక్టర్ వెంకట నారాయణ. వి అంజయ్య ఎ.సునీత, వి చంద్రకల పాల్గొన్నారు.

'ఎల్‌ఓసీ మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు'

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన పల్లె యాకమల్లు గౌడ్ కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి తెలియజేయగా.. తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు రూ.2,50,000లను మంజూరు చేశారు. అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్‌ఓసి మంజూరు చేయించడానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్‌కు, కుంభం సతీష్ గౌడ్, రమేష్ గౌడ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటా

ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి

కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్‌కే సయ్యద్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించి మాట్లాడారు. అలాగే మండల కేంద్రంలోని షేక్ లాల్ కుమారుడికి తలకు శస్త్ర చికిత్స జరగగా.. వారిని పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి వారి కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పెండెం రామ్మూర్తి, గ్రామశాఖ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, పెద్దబోయిన అజయ్, కొండ రాజు, అక్కినపల్లి రాములు, ఎండి అబ్దుల్, అక్కినపల్లి నరేష్, ఎస్కే హుస్సేన్, నారాయణదాసు వెంకన్న అఫ్జల్, ఎండి జిలాని, వంశీ, కరీం తదితరులు పాల్గొన్నారు.



గిరిజన వసతి గృహ విద్యార్థులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యార్థులకు సికిల్ సెల్ అనీమియా వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని రావులపెళ్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన వసతి గృహంలో విద్యార్థులకు సికిల్ సెల్ అనీమియా వ్యాధి విద్యార్థులకు సోకే విధానం గురించి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ కమిషనర్‌తో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం ఆదేశాల మేరకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది నరసింహాచారి, వసతి గృహ సంక్షేమ అధికారి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు గంజాయి నిందితులు అరెస్టు

- 2.1 కేజీల ఎండు గంజాయి స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఐదుగురు గంజాయి నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద 2.1 కేజీల ఎండు గంజాయి, ఒక మొబైల్ ఫోన్, 2 వేలు నగదు, 3600 పెయిన్ కిల్లర్ టాబ్లెట్స్ స్వాధీన పర్చుకునట్లు డీఎస్పీ కె.రాజా శేఖర రాజు తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక 2 టౌన్ పోలీస్ స్టేషన్లో వివరాలను వెల్లడించారు. ఏపీ రాష్ట్రంలోని మాచర్ల కు చెందిన బత్తుల కుమారి వద్ద నుంచి పట్టణంలోని రాజీవ్ నగర్ కు చెందిన చలసాని కోటేశ్వరరావు సంపత్ అశోక్ నల్గొండలోని గొల్లగూడ కు చెందిన మహమ్మద్ సంషీర్ మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన నేనావత్ అశోక్ లు తక్కువ ధరకు గంజాయి, పెయిన్ కిల్లర్ టాబ్లెట్స్ కొనుగోలు చేసి అవసరం ఉన్న వినియోగదారులకు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని తెలిపారు. గురువారం సాయంత్రం నార్కట్పల్లి అద్దంకి బైపాస్ రోడ్ లో 2 టౌన్ సిఐ నాగార్జున ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పవర్ మోటార్స్ వెనకాల నిర్మానుష్య ప్రదేశంలో అనుమానాస్పదంగా కొందరు వ్యక్తులు కనిపించడంతో వారి వద్దకు వెళుతుండగా పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకొని విచారించామని తెలిపారు. దీంతో బత్తుల కుమారి వద్ద గంజాయి పెయిన్ కిల్లర్ టాబ్లెట్స్ కొనుగోలు చేసి తక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందని తెలిపారు ఇప్పటికే ఒకసారి 11 మందిని మరోసారి ఏడుగురిని గంజాయి నిందితులను అరెస్టు చేశామని తెలిపారు. గంజాయి విక్రయించిన సేవించిన చట్టరీత్యా నేరమని ఎవరిని వదలపెట్టమని చెప్పారు. కేసులను చేదించిన నాగార్జున ఎస్‌ఐలు రాంబాబు, కృష్ణయ్య, కానిస్టేబుల్లో కళ్యాణ్, బాలకృష్ణ, ధనంజయ, రాగ్యా నాయక్, ఎండి అక్బర్ పాషా, రామకృష్ణ, శ్రీనివాస్, హెచ్ జి డి శ్రీనివాస్ లను ఆయన అభినందించారు.



డిగ్రీ కళాశాల ప్లానింగ్ అభివృద్ధి కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాలేజీ అభివృద్ధి పురస్కరించుకొని కళాశాల ప్లానింగ్ అభివృద్ధి కమిటీ సీపీడీసీ 2024-25విద్యా సంవత్సరానికిగాను ఏర్పాటు చేశారు. ఈ కమిటీ చైర్మెన్‌గా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. లక్ష్మణ్‌నాయక్, సెక్రెటరీగా సీనియర్ అధ్యాపకులు డాక్టర్ జైపాల్, నెంబర్స్ మున్సిపల్‌చైర్మెన్ వస్పరి శంకరయ్య, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి చేతులమీదుగా కళాశాలకు నూతనంగా ఏర్పాటు గేటును ప్రారంభించారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం జరిగిన సర్వసభ్య సమావేశంలో కళాశాల అభివృద్ధికీ కమిటీ సభ్యులు పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైడ్ హెడ్ మాస్టర్ పి. సుధాకర్ రెడ్డి, ప్రముఖ అడ్వొకెట్ రావుల రవీందర్ రెడ్డి, సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.సత్యనారాయణ, అధ్యాపకులు రేవతి, వెంకటేష్, హరిత, నందకుమార్, మల్లేశం, ముత్యాలు, విద్యాసాగర్, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




జులై 1నుండి అమలులోకి వస్తున్న 3 క్రిమినల్ మేజర్ చట్టాలను నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా నిరసన

- ఐలూ జిల్లా అధ్యక్షుడు మామిడివెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు దేశ వ్యాపితంగా నిరసన ఉద్యమం చేయాలనే పిలుపుమేరకు యాదాద్రి జిల్లాలో నిరసన కార్యక్రమాలు చేయాలని ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నూతన చట్టాల చట్టాలను అన్ని బార్ అసోసియేషన్ ల లో, జడ్జిలతో, ప్రజల్లో విస్తృతంగా చర్చ జరపాలని వారు అన్నారు. మనువాదులు తమ ఫాసిస్టు ఎజెండాను క్రూరంగా అమలు పరచడానికి పోలీసు వ్యవస్థకు విశేష అధికారాలు కట్టబెట్టారు. తద్వారా ప్రజాస్వామ్య శక్తులకు ఏరకంగా భారత రాజ్యాంగ హక్కులు అందుబాటులో లేకుండా చేయపూనుకున్నారు. అందుకే టాడా, పోటా లాంటి ప్రత్యేక క్రూర చట్టాలను ఈ కొత్తచట్టాల రూపంలో జనరల్ చట్టాలుగా మార్చి అదే క్రూరత్వాన్ని, తీవ్రతను మొత్తం దేశ పౌరులందరిపై అమలుచేసి మొత్తం పౌరహక్కులను కాలరాయడమే ఈ చట్టాల అసలు ఎజెండా వారు అన్నారుఈ కొత్త క్రిమినల్ చట్టాలను అడ్డుకోవడం అత్యంత ఆవశ్యకం అని ఐలు భావిస్తున్నది. న్యాయవాదులు, ఇతర ప్రజా బాహుళ్యం ఈ అంధోళనలో భాగస్వాములై వాటిరద్దుకై యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కుక్కదువు సోమయ్య తడక మోహన్, పాల్వంచ జగతయ్య, సహాయ కార్యదర్శులు బోల్లేపల్లి కుమార్, సీసా శ్రీనివాస్, చింతల రాజశేఖర్ రెడ్డి, బొడ్డు కిషన్, ఎండి నిహాల్ మల్లేశం పాల్గొన్నారు.



నిరసనలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి, నల్లగొండ ఎంపీలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నీట్ ఎగ్జామ్ లో జరిగిన అవకతవకల గురించి నిరసన వ్యక్తం చేస్తూ అఖిలభారత యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బీవై. శ్రీనివాస్ పిలుపుమేరకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గురువారం ధర్నా కార్యక్రమం నిర్వహించగా భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. నీట్ పరీక్షలలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



పెద్దకందుకూర్ మదర్‌డెయిరీ చైర్మెన్‌గా సీసా నాగేంద్రస్వామిగౌడ్

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూర్ గురువారం, మదర్ డెయిరీ చైర్మెన్‌గా సీసా నాగేంద్రస్వామిగౌడ్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి గుజ్జ బలరాం తెలిపారు. అంతకుముందు నూతన డైరెక్టర్లుగా వట్టిపల్లి బాలరాజు గౌడ్, కేతవత్ జయరాంనాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, పాడి రైతులకు అండగా ఉంటానన్ని తెలిపారు. అలాగే తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లకు, పాడి రైతులకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీసా మనోహర్‌గౌడ్, సీసా రమేష్, గుండపల్లి వెంకటేష్, కేతావత్ ఉపేందర్‌నాయక్, వేములసత్యనారాయణ పాల్గొన్నారు.





గాయపడిన జీపీ కార్మికులకు నెమ్మాది పరామర్శ

నవతెలంగాణ-గరిడేపల్లి

రోడ్డుప్రమాదంలో గాయపడిని జీపీ కార్మికులను సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు గురువారం పరామర్శించారు. వివరాల్లోకెళితే.. గ్రామ పంచాయతీ కార్మికులు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలంటూ బుధవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నా సంధర్భంగా టూవీలర్‌పై వెళుతున్న జీపీ కార్మికులు వేముల నాగరాజు, వల్ల బాల కృష్ణలు పెన్ పహాడ్ మండల పరిధిలోని సింగిరెడ్డి పాలెం మూల మలుపు దగ్గర బైక్ స్కిడ్ అయ్యి క్రింద పడటం వల్ల వారికి గాయాలైనాయి. ఈ విషయం తెలుసుకొని పొనుగోడు గ్రామం వెళ్ళి వారిని పర్మాశించారు. ఈ సంధర్భంగా నెమ్మాది వెంకటేశ్వర్లు సీఐటీయూ గరిడేపల్లి మండల కన్వీనర్ ఎస్‌కే యాకూబ్‌తో కలిసి మాట్లాడారు.. ప్రభుత్వం వేతనాలు మంజూరు చేయకుండా కాలయాపన చేయడం వల్ల గత్యంతరం లేక కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాకు సిద్ధమై సూర్యాపేటకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో నాగరాజు, బాలకృష్ణ గాయపడ్డారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రతి నెల నేరుగా గ్రామ పంచాయతీ వర్కర్స్ ఖాతాలోకి వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు షేక్ యాకూబ్, గోపగాని సత్యనారాయణ, బొడ్డు వీరబాబు, అనుముల ఆరీఫ్, బంటు సైదులు, మద్దె మడుగు వెంకటయ్య మడిసి మడుగు వీరబాబు, కే సతీష్, మేడు వీరబాబు, వీర ప్రసాద్, చిటికెల చిన్న చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి లేక ఊర్లోనే ఉంటున్న యువత

- ఊర్లలోనే కూలీలుగా మారుతున్న వైనం
- స్థానికపరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించలేని పరిశ్రమలు
- జాబ్ క్యాలెండర్ విడుదల చేయని ప్రభుత్వం
- ఊర్లలో మత్తు పదార్థాలకు అలవాటుగా మారుతున్న యువత

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

ప్రభుత్వాలు మారుతున్నా, పాలకులు మారుతున్నా ఉన్నత చదువులు చదివి పట్టాలు చేతిలో పట్టుకొని ప్రభుత్వాల నుండి ఉపాధి లేక ఉపాధి అవకాశాలు లేక గ్రామాలలో అనేక మంది యువత ఊర్లోనే ఏదైనా పని దొరుకుతుందేమోనని ఎదురుచూస్తున్నారు. గ్రామాలలో హమాలీ కార్మికులుగా, పట్టణాల్లో షాపు గుమాస్తాలుగా, వ్యవసాయ కూలీలుగా మారుతున్నారు. దీనికి ప్రధానకారణం పాలక ప్రభుత్వాల వైఫల్యమే ఓట్ల కోసం యువతను వాడుకొని గద్దెనెక్కిన తర్వాత యువత పట్ల గుడ్డిగా ప్రభుత్వాలు పాలన చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఏటా రెండు లక్షల ఉద్యోగాల పేరుతో మొదటిసారి యువతను మోసం చేసి ఇచ్చిన హామీని కనీసం నెరవేర్చకుండా ఓట్ల రాజకీయం చేసి అధికారంలోకి వచ్చింది. రెండవసారి నిరుద్యోగ భృతి అని తప్పుడు మాటలు చెప్పి యువతను మోసం చేసింది. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో నిరుద్యోగ యువతకు నిరాశ మిగిలింది. గ్రూప్ వన్, గ్రూప్ టూ ఉద్యోగాలు ఏ ఒక్క దానికి కూడా నోటిఫికేషన్ ఇవ్వకుండా నామమాత్రపు ఉద్యోగాల ప్రకటన చేసింది. గత అసెంబ్లీ సాక్షిగా 1,92,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేస్తామని మాట చెప్పి 90 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి ప్రభుత్వం పడిపోయే వరకు నోటిఫికేషన్ వేసిన పరిస్థితి కనిపించలేదు. ఏటా రెండు లక్షలు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి నిరుద్యోగులపై బీఆర్ఎస్ ప్రభుత్వ చిన్నచూపు ప్రభుత్వ ఓటమికి కారణమైంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాల మాట ఊసే లేకుండా పోయింది. యువతను మోసం చేయడంలో నరేంద్ర మోడీ మొదటి స్థానంలో నిలిచారు. మేక్ ఇన్‌ఇండియా, మేడిన్ ఇండియా పేరుతో నూతన సంస్థలను తీసుకొస్తామని చెప్పి వాటిలో యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పి ఇప్పటివరకు బీజేపీ ప్రభుత్వం అక్టోబరు 2023కి సంబంధించిన తాజా సీఎంఐఈ గణాంకాలు దేశంలో నిరుద్యోగం రేటు 10.05 శాతంగా ఉన్నట్లు చూపించాయి. గ్రామీణ నిరుద్యోగిత రేటు 10.82 శాతం కాగా, పట్టణ నిరుద్యోగ రేటు 8.44 శాతం. ఇవన్నీ 2019 నుండి నిరుద్యోగిత రేటు పెరుగుదలను వివరిస్తాయి. సీఎంఐఈ ప్రకారం, 2019లో 5.27 శాతం ఉన్న నిరుద్యోగిత రేటు 2020లో 8 శాతానికి పెరిగింది, తర్వాతి రెండు సంవత్సరాల్లో వరుసగా 5.98 శాతం, 7.33 శాతంగా ఉంది. 2023లో మరింత పెరిగింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఉద్యోగాల పేరుతో అధికారంలోకి రాగానే ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి 180 రోజుల ప్రభుత్వపాలన గడుస్తున్నా ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు. మరోసారి యువత కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసపోతుంది. గ్రామాలలో ప్రధానంగా పదవ తరగతి పూర్తయిన యువత ఇంటర్ చదువుల కోసం ప్రయత్నం చేస్తున్న ఉన్నత చదువులు చదివిన ఉద్యోగాలు రావనే నిరాశతో ఉన్నారు. డిగ్రీలు పూర్తి చేసి, ఉన్నత చదువులు చదివి 12ఏండ్ల నుండి ప్రభుత్వాలు ఉద్యోగాలు ప్రకటిస్తారని ఆశతో ఉన్నారు. ప్రభుత్వాల ఉద్యోగ ప్రకటన లేక, ప్రకటించిన నిరుద్యోగభృతి లేక, స్థానికంగా ఉపాధి లేక, యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అనేక పరిశ్రమలు ఉన్న స్థానిక పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పరిశ్రమలు ఏర్పరచడం చట్టం ప్రకారం స్థానిక పరిశ్రమలలో 60 శాతం స్థానిక యువతకు ఉపాధి ఇవ్వాలని కనీస నిబంధనను పాటించకుండా పరిశ్రమలు యువతను మోసం చేస్తున్నాయి. స్థానికంగా ఉపాధి లేక అనేక మంది యువత పట్టణ ప్రాంతాలకు వలసలు వెళ్లి చాలీచాలని వేతనాలతో, షాప్ గుమస్తాలుగా పనిచేస్తున్నారు. నిరాశతో మద్యపానం, సెల్ ఫోన్, జూదం, బెట్టింగ్, ఆన్లైన్ ఆటలకు ఎక్కువ ఆకర్షితులై అప్పులు చేసి వారు ఇబ్బంది పడుతూ కుటుంబాలను ఇబ్బంది పెడుతున్నారు. జిల్లావ్యాప్తంగా యువతను మేలుకొల్పే విధంగా ప్రభుత్వాలు పాలనా విధానాన్ని మార్చి నిరుద్యోగ యువతను ఆదుకోవాలి. స్థానికంగా ప్రభుత్వాలే ఉపాధి కల్పనా కేంద్రాలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలి. గామీణ స్థాయిలో డ్రగ్స్ అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసి మత్తు పానీయాలకు, చెడు అలవాట్లకు యువత ఆకర్షించకుండా ప్రభుత్వాలు చొరవ చూపాలి. ఉపాధి అవకాశాలు కల్పించి యువతను దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేసే విధంగా పాలక ప్రభుత్వాలు బాధ్యత తీసుకొని ముందుకెళ్లాలి.



యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

గడ్డం వెంకటేష్ -డీవైఎఫ్ఐ యాదాద్రిభువనగిరి జిల్లా కార్యదర్శి

ఎన్నికల్లో వచ్చినప్పుడే యువతను రాజకీయంగా వాడుకుంటున్నారు తప్ప ఉపాధి అవకాశాలు కల్పించడం లేదు. ఉపాధి అవకాశాలు లేకపోవడంతో ఊర్లలో కూలీలుగా ఉంటూ వేరు వేరు వ్యసనాలకు బానిసలవుతూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో డీవైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లాలో యువత అభివృద్ధిలో నైపుణ్యం చెడు అలవాట్లపై అనే అంశాలపై అధ్యయనం చేస్తూ గ్రామ గ్రామాన యువతను చైతన్యపరుస్తూ అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తున్నది. ప్రభుత్వాలు యువతను ఆదుకోవాలి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతున్నాం.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | జూన్ 27 , 2024 | www.navatelangana.com

ఆర్గానిక్ వ్యవసాయం ద్వారా మంచి భవిష్యత్

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

రైతులు ఆర్గానిక్ వ్యవసాయం ద్వారా పంటలు కూరగాయలు పెంపకం చేయాలని, ప్రజల ఆరోగ్యం కాపాడడంలో ఆర్గానిక్ వ్యవసాయం ప్రాముఖ్యత భవిష్యత్‌కు ఎంతగానో దోహదపడతాయని సేవ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సీఈవో మూల కృష్ణ అన్నారు.గురువారం స్వామి రామనందతీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన రైతు అవగాహనాసదస్సు హాజరై మాట్లాడారు.జీవ ఎరువులు వాడకం ద్వారా భూమిని సారవంతం చేసి అధిక దిగుబడిని సాధించొచ్చన్నారు.ఈ పరిస్థితిలో రసాయన ఎరువులు వాడటం తగ్గించడం ద్వారా ప్రజలు ఆరోగ్యాలను కాపాడుతామన్నారు.సాంకేతిక ఆధునితన పనిముట్లు వాడకం ద్వారా రైతు మీద పని భారం పడకుండా కూలీల ఖర్చులు తగ్గించగలుగుతున్నామన్నారు. రైతులకు జీవ ఎరువులు తయారు చేసే విధానాన్ని ప్రాక్టికల్‌గా చూపించారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ లక్ష్మి రామానంద తీర్థ సంస్థ ఉద్యోగులు, వ్యవసాయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుకు తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ-చింతలపాలెం



ఆర్టీసీ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ నుండి కిష్టాపురం వెళుటకు బయలుదేరిన ఆర్టీసీ బస్సు శోభనాద్రిగూడెం వెళ్లే మూల టర్నింగ్ వద్ద రైతులు పంట పొలాలకు నల్ల మట్టి తోలుతున్న క్రమంలో నల్లమట్టి రోడ్లపైపడి రోడ్లపై నిన్న రాత్రి నుంచి కురుస్తున్న వర్షం కారణంగా ఈరోజు మధ్యాహ్నం 4 గంటలకు ఆర్టీసీ బస్సు కృష్టాపురం పోతుండగా బస్సుటైర్ ఒకేసారి జారీ రోడ్డుకు అడ్డంగా తిరిగిందని అన్నారు. బస్ డ్రైవర్ జాగ్రత్త వహించడంతో పెను ప్రమాదం తప్పింది. అందులోని ప్రయాణికులు ఒక్కసారిగా భయపడి, ఊపిరి పీల్చుకున్నారు. ఇలా విచ్చలవిడిగా మట్టి తోలడం ద్వారా కనీసం బాధ్యత వహించకుండా రోడ్లపై మట్టి కుప్పలు వర్షానికి నాని బురదగా మారి ప్రమాదానికి గురవుతున్నాయి స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్బీ అధికారులు స్పందించి రోడ్లపై ఉన్న మట్టిని తొలగించాలని ప్రయాణికులు కోరారు.

వాడీవేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



- పోడియం ఎదుట నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ కౌన్సిలర్లు
- వందకోట్ల అవినీతిపై విచారణ జరిపించాలని డిమాండ్



నవతెలంగాణ-సూర్యాపేట

వాడి వేడిగా కాంగ్రెస్, బీఆర్‌యస్ కౌన్సిలర్ల మధ్య చోటు చేసుకున్న అరుపులు కేకలతో కౌన్సిల్ సమావేశం దద్దరిల్లింది. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. వరుస ఎన్నికలు, కోడ్ నేపథ్యంలో దాదాపుగా పది నెలల తర్వాత కౌన్సిల్ సమావేశం నిర్వహించడంతో కాంగ్రెస్ కౌన్సిలర్లు చైర్ పర్సన్‌తో పాటు మాజీమంత్రి జగదీష్‌రెడ్డిలపై విమర్శల అస్త్రాలు సంధించారు. సూర్యాపేట మున్సిపాలిటీ అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా ఉందంటూ వారు ఆరోపించారు. గత అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు సమాధానం చెప్పలేక ఎదురుదాడి చేయాలని చూస్తున్నరనీ అవినీతిని బయటకు తీయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల సొమ్ము పెద్దల పాలు చేశారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. మాజీమంత్రి జగదీష్ రెడ్డితో పాటు చైర్ పర్సన్, అధికారులు గత పది సంవత్సరాలుగా వంద కోట్ల అవినీతికి పాల్పడ్డారని దీనిపై విచారణ జరిపించాలని కోరుతూ పోడియం ఎదుట కాంగ్రెస్ కౌన్సిలర్లు నిరసన వ్యక్తం చేశారు. సమావేశం అనంతరం కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కెక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్లు కొండపల్లి నిఖిల, ఎడ్ల గంగాభవాని, బైరు శైలేందర్, అనపర్తి రాజేష్ తదితరులు విలేకరులతో మాట్లాడారు. పదేళ్లుగా జరిగిన అవినీతిని ప్రశ్నించడమే కాంగ్రెస్ కౌన్సిలర్ల తప్పా అని ప్రశ్నించారు. మున్సిపాలిటీలో పదేండ్లలో రూ.100 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. అదేవిధంగా హరితహారంలో రూ.15 కోట్ల అవినీతి జరిగిందని విమర్శించారు. రోడ్ల నాణ్యత లోపంతో పాటు డివైడర్లు వంటి కార్యక్రమాల్లో అవినీతి జరిగిందని తెలిపారు. కేవలం బీఆర్ఎస్ పార్టీ 17 మంది కౌన్సిలర్లకే పట్టణ ప్రగతి నిధులు 5 లక్షల రూపాయలు కేటాయించారని అవినీతిని ప్రశ్నించినందుకే తమ31 మంది కౌన్సిలర్లకు పట్టణ ప్రగతి నిధులు ఐదు లక్షలు కేటాయించలేదని మండిపడ్డారు. అదేవిధంగా బాలెంలలో నిర్మించిన డంపింగ్ యార్డులో 35 లక్షల రూపాయలు, రోడ్ల పనుల్లో 10 కోట్లు, హరితహారంలో 10 కోట్ల అవినీతిని జరిగిందని వీటిని ప్రశ్నించినందుకే తమకు నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు.

జిల్లా కేంద్రంలో పారిశుధ్య ఇతర సమస్యలకు మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి మూడు కోట్ల 35 లక్షల రూపాయల నిధులు కేటాయించడం హర్షణీయమని ఆయన కు కృతజ్ఞతలు తెలియజేశారు. మొత్తం 59 అంశాలలో 28 కలక్టర్ సెక్షన్ 6 కింద ఆమోదించారని చెబుతున్నారని అలాంటప్పుడు ఎజెండాలో ఎందుకు పెట్టాలని కనీసం ఫ్లోర్ లీడర్లకు అయినా సమాచారం ఇవ్వలేదని ధ్వజమెత్తారు. విలీన గ్రామాలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాల్సి ఉన్న పదేళ్లుగా ఎలాంటి నిధులు కేటాయించలేదన్నారు. కేటీ అన్నారం, రాయని గూడెం రోడ్డుకు 5 కోట్ల రూపాయలు మంజూరు కాగా మాజీ మంత్రి బినామి డిఎస్ఆర్‌కు అగ్రిమెంట్ అయిందని కానీ నేటికీ పనులు మొదలు పెట్టలేదన్నారు. ఇదేమని ప్రశ్నిస్తే నిధులు మురిగి పోయాయని చెబుతున్నారని పేర్కొన్నారు. గతంలో అధికారులు, కమిషనర్, చైర్మన్ అంతా వారే ఉండడంతో ఆనాడు కాంగ్రెస్ కౌన్సిలర్లు చెప్పిన తమకు పనులు కావడం లేదన్నారు.ఇటీవల వేసిన పాత జాతీయ రహదారికి ప్యాచ్ వర్క్ కోసం 13 లక్షలు పాత మున్సిపల్ కార్యాలయానికి మరో 30 లక్షలు, నూతన కలెక్టరేట్ రోడ్డుకు 20 లక్షలు కేటాయించి అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.

ఏఎన్ఎంల సేవలు అభినందనీయం

- జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య

నవతెలంగాణ-పెన్‌పహాడ్



కరోనా కష్టకాలంలో ఏఎన్ఎంల వైద్య సేవలు అభినందనీయమని జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రంలో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తు పదవి విరమణ పొందిన జానమ్మ పదవి విరమణ వేడుకలను గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాలతో సత్కరించి, పట్టుచీరను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వెంకటేశ్వరరావుతో కలిసి మాట్లాడుతూ సొంత కుటుంబాల ఆరోగ్యాలను లెక్క చేయకుండా ప్రజలకు సేవలందించడం అభినందనీయమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని, జానమ్మ దాదాపు 30 సంవత్సరాలు వైద్య సేవలు అందించారన్నారు. ఆమె అనుభవం సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతగా నిలుస్తాయని, పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి స్రవంతి, హెచ్ఈఓ చంద్రశేఖర్, ఎంపీటీసీ మామిడి రేవతి పరందాములు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, మంగమ్మ, వెంకటరమణ, ఆశాలు సబితా, శ్రీలక్ష్మి, భేగం పాల్గొన్నారు.



ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో చందన స్టేట్ సెకండ్ ర్యాంకు

నవతెలంగాణ-చౌటుప్పల్

ఇంటర్మీడియట్ 2024 అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జేబీఎం జూనియర్ కళాశాల విద్యార్థిని దేశెట్ల చందన ఎంఎల్‌టీ ప్రథమ సంవత్సరంలో 500 మార్కులకుగాను 494 మార్కులతో రాష్ట్రంలోనే రెండో ర్యాంకు సాధించి ప్రభంజనం సృష్టించింది. మహంకాళి గణేశ్ 483, ఎంపీహెచ్‌డబ్ల్యు విభాగంలో మంద పారిజాత 474, ఎంఎల్‌టీ ద్వితీయ సంవత్సరంలో బచ్చ యామిని 1000 మార్కులకుగాను 979 మార్కులు, పందుల శ్రేయ 955 మార్కులు సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ గంగాపురం నిర్మల, ప్రిన్సిపాల్ గంగాపురం జంగయ్యగౌడ్, అధ్యాపకులు రంజిత్‌కుమార్, సనా సుల్తానా, మాధవి, అంజయ్య, శ్రీనివాస్‌రావు అభినందించారు.

నిర్మాణపనులను పరిశీలించిన జెడ్పీ సీఈఓ

నవతెలంగాణ-బీబీనగర్



బీబీనగర్ మండలకేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమికఆరోగ్య కేంద్రం పనులను జెడ్పీ సీఈఓ శోభారాణి గురువారం పరిశీలించారు. మండలకేంద్రంలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ హాస్టల్, ఎస్సీ హాస్టల్‌లోని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజన వసతులు అందిస్తున్నారా లేదా అని కళాశాల ప్రిన్సిపాల్ కల్పనను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ నర్సింహారెడ్డి, స్థానిక పంచాయతీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హెచ్చరికబోర్డులు, స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-వలిగొండ

వలిగొండ తొర్రూర్ డబుల్ రోడ్డు వెడల్పులో భాగంగా అంబేద్కర్ విగ్రహం నుండి పవిత్రాత్మ పాఠశాల వరకు ఏర్పాటుచేసిన డివైడర్‌కు ఎలాంటి హెచ్చరికల బోర్డులు,స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వెంటనే హెచ్చరిక బోర్డులు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం పవిత్రాత్మ పాఠశాల ఆవరణలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ వలిగొండ నుండి తిరుమలగిరి వరకు నిర్మించిన డబుల్ రోడ్డు నిర్మాణం లో భాగంగా వలిగొండ అంబేద్కర్ విగ్రహం నుండి పవిత్రాత్మ పాఠశాల వరకు ఏర్పాటు చేసిన డివైడర్ ముగింపులో ఎలాంటి హెచ్చరికల బోర్డు మరియు స్పీడ్ బ్రేకర్స్‌ను ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.ఇటీవల ఒక టాటా ఏసీ బండి డివైడర్ పైకి ఎక్కిన పరిస్థితి ఉందన్నారు.పాఠశాల ఉండడంతో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి వెళ్తుంటారని స్పీడ్ గా వచ్చే వాహనాల వల్ల ప్రమాదం ఉందని వెంటనే రోడ్డు నిర్మించిన కాంట్రాక్టర్, మరియు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి డివైడర్ ముగింపులో హెచ్చరిక బోర్డును ,పవిత్రాత్మ పాఠశాల ఆవరణలో స్పీడ్ బ్రేకర్స్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం,మండల నాయకులు రాధారపు మల్లేశం, కొండూరు సత్తయ్య,రంగారెడ్డి, సలిగంజి మురళీ కృష్ణ,నర్సింహ,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

పారుపల్లి పాలసంఘం చైర్మెన్‌గా జూకంటి వీరయ్య

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని పారుపల్లి పాలఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం చైర్మెన్‌గా జూకంటి వీరయ్యను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. నూతన డైరెక్టర్లుగా చిన్నం బాలరాజు, రాంపల్లి నాగయ్యలను ఎన్నుకున్నారు. మా ఎన్నికలకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.సహకార సంఘం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మెన్ కాలేనర్సింలు, డైరెక్టర్లు యాకయ్య,మహేందర్,మహేష్, నాగేషమ్మ,భిక్షపతి, వీరయ్య, రాపోలులక్ష్మారెడ్డి, గౌరబక్కయ్య సీతాల వీరయ్య, నవీన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డులపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలి

నవతెలంగాణ-మోత్కూర్

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు, రేషన్ కార్డుల కోసం ధరకాస్తు చేసుకొని ఎదురుచూస్తున్న ప్రజలకు, ప్రభుత్వం రేషన్ కార్డులు ఎప్పుడు ఇస్తుందో, స్పష్టత ఇవ్వాలని, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మోత్కూర్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే, కొత్త రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటికి ప్రభుత్వం నుండి రేషన్ కార్డులపై స్పష్టత రాకపోవడంతో రేషన్ కార్డుల కోసం ఎదిరిచుస్తున్న దరకాస్తుదారులు అందోళన చెందుతున్నారని తెలిపారు. రేషన్ కార్డు లేక పోవడంతో, పేద ప్రజలకు, ప్రభుత్వ రాయితీ ద్వారా అందించే ఫలితాలు, ఎంతో మంది పేద కుటుంబాలకు అందడంలేదని, రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారిలో, దాదాపు 60 శాతం మంది ప్రజలు దినసరి కూలీలే ఉన్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఉచ్చిత విద్యుత్, పథకాలకు అర్హత కలిగిన వారు ఉన్నా, తెల్లరేషన్ కార్డులు లేక, వారిని అనర్హులుగా గుర్తిస్తున్నారని దీంతో పేదలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోలేక పోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తెల్లరేషన్ కార్డులు ఎప్పుడు ఇస్తుందో ప్రజలకు స్పష్టత ఇవ్వాలన్నారు.

జులై 1న పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జులై 1న నిర్వహించనున్న పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహ పిలుపునిచ్చారు.గురువారం చౌటుప్పల్ మున్సిపల్‌కేంద్రంలోని కందాలరంగారెడ్డి స్మారకభవనంలో చీకూరి ఈదయ్య అధ్యక్షతన 20 వార్డుల శాఖ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ రేషన్‌కార్డులు, ఇండ్ల స్థలాలు, పింఛన్లు, గాంధీపార్కు మినీస్టేడియం, చెరువుఅలుగు నిర్మాణం, నాగులకుంట అభివృద్ధి తదితర సమస్యలపై పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, మున్సిపల్‌కమిటీ సభ్యులు బత్తుల దాసు, శాఖ కార్యదర్శులు బొడ్డు అంజిరెడ్డి, భావండ్లపల్లి స్వామి, బొడ్డు రాజు, నెల్లికంటి నర్సింహా, తొర్పునూరి మల్లేశ్, బొమ్మకంటి కృష్ణ, ఎర్ర ఊషయ్య, మొగుదాల రాములు, సిలివేరు జంగయ్య, కొంగరి కనకయ్య, గుణమోని రాములు, సిలివేరు పెంటయ్య, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



మా ఉద్యోగాలు మాకు ఇప్పించండి సార్

- అదనపు కలెక్టర్ కాళ్ళపై పడి వేడుకున్న శానిటేషన్ సిబ్బంది

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

తొలగించిన తమ ఉద్యోగాలను తిరిగి ఇప్పించాలని కోరుతూ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని శానిటేషన్, పేషంట్ కేర్ సిబ్బంది గురువారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ధర్నా చేశారు. అనంతరం అక్కడికి వచ్చిన అదనపు కలెక్టర్ పూర్ణచంద్రం కాళ్లపై పడి మా పొట్ట కొట్టదు అంటూ వేడుకున్నారు. వివరాల్లోకి వెళితే రోగుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలతో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశానుసారం ఇటీవలే ఇద్దరు వార్డు బాయ్ లను తొలగించారు. వార్డ్ బాయ్ లు చేసిన పని శానిటేషన్, పేషెంట్ కేర్ సిబ్బందిపై కూడా పడటంతో బుధవారం మధ్యాహ్నం ఇద్దరు పేషట్ కేర్స్, ఇద్దరు శానిటేషన్ సిబ్బంది, అదేవిధంగా ఎంసీఎచ్ లో పనిచేసే మరో ఇరువురు వర్కర్లను విధుల నుండి తొలగించారు. దీంతో వారు ధర్నా నిర్వహించారు. వారి గోడును అదనపు కలెక్టర్ కు విన్నవించి అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు విధుల్లో చేరారు.

నేడు జనరల్ బాడీ చివరి సమావేశం

నవతెలంగాణ- చండూరు

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నేడు చివరి జనరల్ బాడీ సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో అనురాధ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాజానికి ఎంపీపీ అవ్వారి గీతా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినట్లు ఆమె తెలిపారు. అధికారులు, ప్రజాప్రతిని సకాలంలో హాజరుకావాలని కోరారు.

సీజనల్ వ్యాధులను నివారించాలి

నవతెలంగాణ -చిట్యాలటౌన్

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వెంటనే నివారణా చర్యలు చేపట్టి అవగాహన సదస్సులు నిర్వహించాలని బీజేపీ నాయకులు చికిలం మెట్ల అశోక్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వానా కాలంలో సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ , చికెన్ గున్యా , టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధుల నివారణకై సంబంధిత అధికారులు ముందస్తుగా తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

మూడు గ్రామాలకు మీసేవ కేంద్రాలు

వతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని మూడు గ్రామాలకు మహిళా శక్తి పేరున మీసేవ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఏపీఎం అజయ్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంతో పాటు అనంతతారం, గాజులమల్కాపురం గ్రామాలలో నూతన మీసేవ కేంద్రాలు మంజూరూ చేయనున్నట్లు వాటి కొరకు మహిళా స్వయం సహాయక సంఘములో సభ్యురాలిగా ఉండి, ఇంటర్ చదువుతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానంలో సర్టిఫికెట్ కలిగిన మహిళలకు మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని ఆయా గ్రామ సంఘ బంధాల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామని ఆయన తెలిపారు.

ఆలేరులో వర్షం.. రైతుల హర్షం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం, పట్టణంలో బుధవారం రాత్రి, గురువారం ఓ మోస్తారు వర్షం కురిసింది. నెలన్నరరోజుల కింద రైతులు దుక్కులు దున్నుకొని విత్తనాలు వేసేందుకు దుక్కులు సిద్ధం చేశారు. దున్నిన దుక్కులలో విత్తనాలు పెట్టి వర్షం రాక కోసం కళ్ళల్లో వత్తులు వేసుకుని ఎదురు చూశారు.ఎదురు చూసినట్లుగానే రెండు రోజుల నుంచే ఓ మోస్తారు వర్షం కురుస్తుండడంతో రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. పట్టణంలోని రెండో వార్డు సాయిగూడెంకు చెందిన చింతకింది సత్యనారాయణ మాట్లాడుతూ నెల రోజుల క్రితం దుక్కి దున్నీ చదును చేసుకున్నానని, కంది వేశానని వర్షం ఎంతగానో ఉపయోగ పడుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ వర్షంతో విత్తిన విత్తనాలు మొలకలు ఎత్తుతాయని దిమా వ్యక్తం చేశారు. బీడు పోయిన భూములన్ని పచ్చగా మారుతాయి అన్నారు. పచ్చిక గడ్డి మొలుస్తుందని,గొర్ల కాపరులకు ఈ వర్షం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు.

రామన్నపేట: వర్షాకాలం ఆరంభమైన సూర్యుని భగభగలు తప్పలేదు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ఈ పరిస్థితులలో గురువారం సాయంత్రం ఒక మోస్తారుగా కురిసిన తొలకరి చినుకులు రామన్నపేట భూమిని పలకరించడంతో రైతాంగం సంబరపడ్డారు. ఉరుములు మెరుపులు ఈదురు గాలులు లేకుండా ప్రశాంతంగా వర్షం కురవడంతో వానల కోసం ఎదురుచూస్తున్న రైతాంగం కళ్ళల్లో ఆనందం కనిపించింది. మెట్ట పంటలకు ఊపిరి పోసినట్లయింది. మండలంలో వేసవి కాలం చివరలో పిలిచిన ఒక చిన్నపాటి వర్షానికి మండలంలో ప్రతి, కంది విత్తనాలను విత్తడంతో రెండు, మూడు ఆకులతో ఉన్న మొక్కలు వర్షాభావ పరిస్థితుల వల్ల అక్కడక్కడ ఆరుపడుతూ కనిపించాయి. ఈ తొలకరి పలకరింపుతో మెట్ట పంటలకు ఊపిరి పోసినట్లు అయిందని రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో కత్తెర, రోహిణి కార్తులలో పోసిన వరి నారుమల్లు ఏపుగా ఎదగకుండా ఎండ తీవ్రతను తట్టుకోక పసుపు రంగులోకి మారుతూ పోషక లోపాలతో ఉన్న ఈ సమయంలో తొలకరి పలకరించడంతో రైతుల్లో ఆనందం పెళ్ళుబిక్కింది. కురిసిన వర్షంతో వాతావరణం పూర్తిగా చల్లబడడంతో ప్రజలు చేదదిలతో కనిపించారు.

జనంపల్లిలో జలాభిషేకం, బతుకమ్మ

వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ మండలంలోని జనంపల్లి గ్రామ ప్రజలు, మహిళలు, రైతులు గురువారం గ్రామంలోని గ్రామదేవతల గుళ్ళల్లో జలాభిషేకాలు చేసి కూడలిప్రాంతంలో బతకమ్మ ఆడుతూ వరుణదేవున్ని కరుణించమని వేడుకున్నారు. ఇంకా పది పదిహేను రోజులు ఇలాగే వర్షాలు కొట్టకుండా వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉంటే మెట్ట పంటల పని అయిపోయినట్లేనని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

జగదీశ్‌రెడ్డి మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంది



- పార్టీ ఫిరాయింపులకు తెరలేపింది కసీఆర్, జగదీశ్‌రెడ్డే
- అసెంబ్లీ సీఎల్పీ మీడియా హాల్ సమావేశంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని, పార్టీ ఫిరాయింపులకు తెరలేపింది మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి కాదా అని ప్రశ్నించారు. గురువారం అసెంబ్లీ సీఎల్పీ మీడియా హాల్ సమావేశంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి మాట్లాడారు. బీఆర్ఎస్‌ను ప్రజలు చీదరించుకోవడంతో పార్టీ ఉనికి కోల్పోయిందనారు. విద్యుత్ రంగంలో 80వేల కోట్ల అప్పులు చేసింద్రని,విద్యుత్ అవకతవలపై కమిషన్ ముందు కేసీఆర్ హాజరుకాలేదని, అసెంబ్లీకి హాజరు కావడం లేదని బీఆర్ఎస్‌కు తెలంగాణలో స్థానం లేదనారు. చేరికలు ప్రోత్సహించిందే కేసీఆరేనని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వచ్ఛమైన పాలనను అందిస్తున్నారని తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం మాట్లాడారు. 2014 ముందు జగదీశ్‌రెడ్డి ఆస్తి ఎంత,ఇప్పుడు ఎంత అనే దానిపై బహిరంగ చర్చకు సిద్ధమా సవాల్ విసిరారు. రెండు రోజుల నుండి కేసీఆర్, జగదీశ్‌రెడ్డి అసత్యాలు మాట్లాడుతున్నారని, తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ అని, మేమే తెలంగాణ తెచ్చామని అంటున్నారన్నారు.పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో అనేక స్కామ్‌లు జరిగాయన్నారు. మాజీ విద్యుత్ శాఖా మంత్రి ఎలాంటి అక్రమాలు జరగలేదని జ్యూడిషియల్ విచారణ చేయమన్నాడు... కేసీఆర్ డైరెక్షన్‌తో జగదీశ్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతారని తెలిపారు. ఇప్పుడేమో విచారణ చేపట్టొద్దని కేసీఆర్, జగదీశ్‌రెడ్డిలు అంటున్నారని తెలిపారు. కేసీఆర్ చెప్పకుండానే జగదీశ్‌రెడ్డి జ్యూడిషియల్ విచారణ చేయమన్నారని, ఇప్పుడు జ్యూడిషియల్ విచారణకు హాజరు కామంటున్నారని ఆరోపించారు. విద్యుత్ రంగాన్ని అంధకారంలో నెట్టే ప్రయత్నం చేశారని అర్థం అవుతుందని, పోరాడే తత్వం ఉన్న కేసీఆర్ ఎందుకు దొంక దారి వెతుక్కుంటున్నాడో, వెయ్యి మెగా వాట్ల విద్యుత్ ను కొనుగోలు చేసి వెయ్యి మెగావాట్ల ఎక్సస్ తెచ్చింద్రని, ఇసుక దందాకే యాదాద్రి ప్లాంట్ తెచ్చింద్రు తప్పా, నల్లగొండ జిల్లాలో జగదీశ్‌రెడ్డికి అవినీతి అక్రమాల మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధి మీద లేదన్నారు.విద్యుత్ అక్రమాల మీద ఉన్న వాటా జగదీశ్‌రెడ్డికి, కేసీఆర్‌కు ఎంత అని? మీరు నిజాయితీ పరులైతే కమిషన్ ముందు హాజరుకావాలని కోరారు.

ఆదర్శమూర్తి,అసాధారణ ప్రతిభాశాలి హెల్లన్ కెల్లర్

నవతెలంగాణ-భువనగిరి

చిన్నతనం నుంచే మూడు రకాల వైకల్యాలను జయించి, అసాధారణ ప్రతిభను కనబర్చిన హెల్లన్ కెల్లర్ జీవితం మనకు ఆదర్శం కావాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులధరణికోట నర్సింహ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ బస్‌స్టేషన్ ఆవరణలో జరిగిన హెల్లన్ కెల్లర్144 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్లన్ కెల్లర్ పుట్టుకతోనే చెవుడు,మూగ, అంధత్వం కల్గి ఉన్నా అధైర్యపడకుండా ఆమె వికలాంగుల, మహిళల హక్కుల కోసం కృషి చేశారన్నారు.హెల్లన్ కెల్లర్ రచయితగా, సంఘసంస్కర్తగా చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు జాగిళ్ళపురం అయిలయ్య, నాయకులు వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.